

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 212 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 21 నవంబర్ 2024 | వెల : 4/-

## గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా ఢిల్లీ



- నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయింది
- ఎప్పుడైనా కాల్పులు జరుపుతాం, ఎవరినైనా చంపుతాం, ఎవరినైనా పొడుస్తాం అనుకుంటున్నారు
- ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి దిగజారింది
- ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఘాటు విమర్శలు

# రబీకి అయినా అందేనా?

- పండించిన పంటను గిట్టుబాటు ధరకు విక్రయించుకోడానికి అష్టకష్టాలు పడుతున్న తెలంగాణ అన్నదాత..
- రైతులకు సాగు పెట్టుబడుల కోసం అందించే ఆర్థిక సాయం ' రైతు భరోసాకు నిధులు విడుదల చేస్తుందా..?
- రైతుల ఖాతాల్లో సొమ్ము జమ అవుతుందా..?



**నల్గొండ**

రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ దాదాపు ముగిసినట్టే. ఇప్పటికే ఖరీఫ్ వరి ధాన్యం మార్కెట్‌ను ముంచెత్తుతోంది. వరి ధాన్యం కొనుగోళ్ల గురించి సర్కారు చెబుతున్న మాటలకు, క్షేత్ర స్థాయిలో మిల్లర్ల వ్యవహార శైలికి ఏ మాత్రం పొంతన లేదు. పండించిన పంటను గిట్టుబాటు ధరకు విక్రయించుకోడానికి అష్టకష్టాలు పడుతున్న తెలంగాణ అన్నదాత.. రబీ సీజన్ కు సిద్ధమవుతున్నాడు. ఖరీఫ్‌లో సాయం అందని రైతాంగానికి ప్రభుత్వం కనీసం రబీ సీజన్ లోనైనా రైతులకు సాగు పెట్టుబడుల కోసం అందించే ఆర్థిక సాయం ' రైతు భరోసా ' కు నిధులు విడుదల చేస్తుందా..? రైతుల ఖాతాల్లో సొమ్ము జమ అవుతుందా..? అన్న అనుమానాలు అన్నదాతల నుంచి వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది డిసెంబరులో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, తమ ఎన్నికల హామీల్లో - మిగతా3లో

## మావోయిస్టు అగ్రనేత కీలక నిర్ణయం



- రంగంలోకి పోలీసులు
- ఒడిశా స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఎమ్‌ఏ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ చేయాలి
- జైల్లో మొత్తం ఆరుగురు ఖైదీలు ఉన్నత విద్యను అభ్యసించాలని నిర్ణయం
- ఒడిశాలోని వివిధ జిల్లాల్లో జరిగిన విధ్వంసాల్లో మావోయిస్టు అగ్రనేత సవ్యసాచి పాండ ప్రమేయం ఉందనే ఆరోపణలు

## కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం

- సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటూ అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు
- గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు
- రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువ
- పరిపాలన చేయడం చేతకాక ఫ్రస్టేషన్‌లో తిట్ల పురాణం అందుకుంటున్నాడు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



## ఈసీ కొరడా... ఏడుగురు పోలీసుల సస్పెండ్




- సమాజ్‌వాదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓటర్ గైడ్‌లైన్స్ ఉల్లంఘనకు పోలీసులను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు ఆదేశాలు
- "అర్హత కలిగిన ఓ ఒక్కరిని ఓటు వేయకుండా అడ్డుకోరాదు
- ఓటింగ్ సమయంలో ఎలాంటి వివక్షను సహించేది లేదు
- దోషిగా తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయి"
- ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో స్పష్టం

## వణుకుతున్న హైదరాబాద్

తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.

3 రోజులుగా చలి తీవ్రత పెరిగిపోయింది

ముఖ్యంగా హైదరాబాద్ నగరం చలికి వణికిపోతోంది

అటు తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది.



# కేటీఆర్ జైలుకే

- చంద్రమండలానికి వెళ్లి ఫిర్యాదు చేసినా... కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు
- రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- భూసేకరణపై కుట్రలు చేసినందుకు ఊచలు లెక్కపెడతారన్న సీఎం
- డ్రగ్స్ దొరికితే కేసులు పెట్టవద్దా? అని ప్రశ్న
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్ని లెక్కలు చెబుతామన్న రేవంత్ రెడ్డి
- వేములవాడలో బండి సంజయ్‌పై తీవ్రస్థాయిలో మండిపడిన రేవంత్ రెడ్డి
- రెండుసార్లు గెలిపిస్తే సంజయ్ చేసిందేమీ లేదని విమర్శ
- కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నాన్న సీఎం
- కేసీఆర్ వేములవాడ రాజన్నను కూడా మోసం చేశారని ఆగ్రహం
- మనసులో మాట బయటపెట్టిన సీఎ రేవంత్




**వేములవాడ**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌నుద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో వేములవాడలో నిర్వహించిన ప్రజా విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు. కొన్నేళ్లుగా వాయిదా పడుతూవస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. తమ మంత్రులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టులపై సమీక్షిస్తారని చెప్పారు. ప్రజలకు మంచి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. అదే సమయంలో కేటీఆర్ లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఢిల్లీకి కాదు.. చంద్ర మండలానికి వెళ్లి ఫిర్యాదు చేసినా తప్పు చేస్తే అరెస్ట్ అవడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన ప్రజా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ... భూసేకరణపై కుట్ర - మిగతా3లో



## మరో మార్గంలో కొత్తగా వందే భారత్ రైలు

- ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- ఇప్పటికే సెమీ హైస్పీడ్ రైలు దేశవ్యాప్తంగా 50కిపైగా మార్గాల్లో దూసుకుపోతున్నది.
- ప్రస్తుతం ఈ కొత్త రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ
- ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభం
- 272 కిలోమీటర్ల యూఎస్‌బీఆర్ఎల్ ప్రాజెక్ట్‌లో రైల్వే 255 కిలోమీటర్ల పూర్తయ్యింది



# ఈసీ కొరడా... ఏడుగురు పోలీసుల సస్పెండ్

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో ఓటర్ గుర్తింపు కార్డుల తనిఖీలకు సంబంధించి బుధవారంనాడు తలెత్తిన వివాదంపై ఎన్నికల కమిషన్ కొరడా ఝుళిపించింది. సమాజ్‌వాదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓటర్ గైడ్‌లైన్స్ ఉల్లంఘనకు పాల్పడిన ఏడుగురు పోలీసులను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు ఆదేశాలిచ్చింది. సస్పెండైన వారిలో కాన్పూర్, ముజఫర్‌నగర్ జిల్లాలకు చెందిన చెరో ఇద్దరు అధికారులు, మొరాదాబాద్ నుంచి ముగ్గురు అధికారులు ఉన్నారు.

"అర్హత కలిగిన ఓ ఒక్కరిని ఓటు వేయకుండా అడ్డుకోరాదు. ఓటింగ్ సమయంలో ఎలాంటి వివక్షను సహించేది లేదు. ఫిర్యాదు అందితే వెంటనే విచారణ ఉంటుంది. దోషిగా తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయి" అని ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్నికల స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా చూడాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి, ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. ఫిర్యాదులు అందిన తక్షణమే చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారుని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో తెలియజేయాలని కూడా ఆయన ఆదేశాలు ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్, కతెహారి, ఖైర్, కుందర్కి, కర్హాల్, మజవాన్, మీరాపూర్, ఫుల్పూర్, సిషామౌ అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం ఉప ఎన్నికల పోలింగ్ జరుగుతోంది.




**అఖిలేష్ ఫిర్యాదు**

పోలీసు అధికారులు చట్టవిరుద్ధంగా ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు తనిఖీ చేస్తున్నారని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ఈసీకి ఫిర్యాదు చేశారు. కొన్ని కమ్యూనిటీలను ఓటు వేయకుండా నిరోధిస్తున్నారని, దీనిపై ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అఖిలేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, చాలాచోట్ల తాము ఫిర్యాదులు చేశామని, ఏమి చేసైనా సరే నెగ్గాలని బీజేపీ కోరుకుంటోందని, అధికార యంత్రాగంపై ఒత్తిడి తెస్తోందని ఆరోపించారు.

# మరో మార్గంలో కొత్తగా వందే భారత్ రైలు

భారతీయ రైల్వేశాఖ కొత్తగా మరో రూట్‌లో వందే భారత్ రైలును ప్రవేశపెట్టనున్నది. ఇప్పటికే సెమీ హైస్పీడ్ రైలు దేశవ్యాప్తంగా 50కిపైగా మార్గాల్లో దూసుకుపోతున్నది. ప్రస్తుతం ఈ కొత్త రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలోనే మరికొద్ది మార్గాల్లో రైల్వేశాఖ సెమీ హైస్పీడ్ రైళ్లకు శ్రీకారం చుట్టబోతున్నది. ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును వచ్చే ఏడాది జనవరిలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారని రైల్వేశాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ తెలిపారు. ఈ రైలు ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన చీనాబ్ రైలు వంతెనగుండా వెళ్తుందని పేర్కొన్నారు.



272 కిలోమీటర్ల యూఎస్‌బీఆర్‌ఎల్ ప్రాజెక్ట్‌లో రైల్వే 255 కిలోమీటర్ల పూర్తయ్యింది. కత్రా, రిసియా మధ్య 17 కిలోమీటర్లు డిసెంబర్ నాటికి పూర్తి కావాల్సి ఉంది. ఈ ఏడాది చివరి వరకు ప్రాజెక్టు పూర్తవుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని పరిశీలించాల్సి ఉందని.. ఇప్పటికే సాంకేతిక బృందాలు తనిఖీ చేసి ప్రామాణికంగా ఉండేలా చూస్తున్నారన్నారు. ప్రధాని షెడ్యూల్ ప్రకారం.. జనవరిలో వందే భారత్ రైలు ప్రారంభోత్సవం ఉంటుందని రైల్వేమంత్రి రవ్‌నీత్ సింగ్ పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని పరిశీలించిన తర్వాతే ప్రారంభోత్సవం తేదీని నిర్ణయించన్నట్లు మంత్రి పేర్కొన్నారు. చలికాలంలో హైవేపై ట్రక్కులు, వాహనాల ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాజెక్టు లోయలో ప్రజలకు ఎంతో ఊరట కలుగుతుందన్నారు. పర్యాటకానికి ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. ఇది కశ్మీర్ ప్రజలకు ఎన్‌డీఏ ప్రభుత్వం, ప్రధానమంత్రి ఇచ్చిన బహుమతి అని పేర్కొన్నారు. గతంలో ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని.. గత ఎనిమిదేళ్లలో పనులు వేగవంతం చేశామన్నారు. ప్రాజెక్ట్‌లో పాలుపంచుకున్న ఉద్యోగులు, అధికారుల త్యాగాలు, కృషిని మంత్రి గుర్తు చేశారు. డిసెంబరు 25 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లోనూ ఈ ప్రాజెక్టుపై చర్చిస్తామన్నారు. ఇక వందేభారత్ టికెట్ ధర విషయానికి వస్తే.. ఢిల్లీ నుంచి కశ్మీర్‌కు కేవలం రూ.1,500 నుంచి రూ.2100గా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రైలు మార్గమధ్యలో జమ్మూ, శ్రీమాతా వైష్ణోదేవి కత్రాలో స్టాప్స్ ఉంటాయన్నారు. ప్రాజెక్టు అపారమైన పర్యాటక సామర్థ్యం కలిగి ఉందని.. ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని పెంచుతుందన్నారు.

# దేశ రాజధాని మార్చాలంటూ కొత్త డిమాండ్

**తిరువనంతపురం :** దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం తారాస్థాయికి చేరుతోంది. ఇక్కడ విపరీతంగా కాలుష్యం నమోదవుతోంది. చుట్టుపక్కల పరిశ్రమలు.. హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతులు తమ పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల విపరీతంగా కాలుష్యం నమోదవుతున్నది. దీనికి చలి కూడా తోడు కావడంతో ఢిల్లీలో గాలి నాణ్యత మరింత క్షీణించింది. దీంతో అక్కడి ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.. వృద్ధులు, చిన్నారులు శ్వాస కోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు శశి థరూర్ వినూత్న డిమాండ్ తెరపైకి తీసుకువచ్చారు. " ఢిల్లీలో కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. గాలి పీల్చడానికి అనువుగా లేకుండా పోతుంది. చాలామంది శ్వాస కోశ సంబంధిత వ్యాధుల బారిన పడి ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ రాజధానిగా ఢిల్లీ నగరాన్ని కొనసాగించాలా?" అంటూ ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతోంది. ఈ ఏడాది మరింత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గాలి నాణ్యత సూచి ఏకంగా 500 మార్క్ ను చేరుకుంది.. ఈ వాయు కాలుష్యానికి దట్టమైన పొగ మంచు తోడైంది. దీంతో గాలి నాణ్యత అద్వానంగా మారింది. వాయు కాలుష్యం వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శశిథరూర్ కేంద్రంపై తీవ్రస్థాయిల విమర్శలు చేశారు.. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీ నగరాన్ని దేశ రాజధానిగా ఎందుకు కొనసాగించాలని ఆయన ప్రశ్నించారు. " ఢిల్లీ ప్రపంచం లోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. ఇక్కడ అత్యంత ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాల్లో బంగ్లాదేశ్ రాజధాని ఢాకా రెండో స్థానంలో ఉంది. ఆ నగరంతో పోల్చి చూస్తే ఢిల్లీలో ఐదురెట్ల స్థాయిలో ప్రమాదకర కాలుష్యం ఉంది. కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. కేంద్రం పట్టించుకోవడం లేదు. ఇది అత్యంత విడ్డూరంగా ఉంది. నవంబర్ నుంచి జనవరి వరకు ఢిల్లీ నగరంలో నివాసం ఉండడానికి అవకాశం లేకుండా పోతోంది. ఇక మిగతా రోజుల్లోనూ ఇక్కడ జీవన సాగించడం అంతంత మాత్రం గానే ఉంది. ఇలాంటి పరిస్థితుల మధ్య ఢిల్లీని దేశ రాజధానిగా ఎందుకు కొనసాగించాలి" అని శశి థరూర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. ఢిల్లీలో కాలుష్యం పెరిగిన నేపథ్యంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 మార్క్ కు చేరుకుంది. మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 494 కు చేరుకుందని అధికారులు చెబుతున్నారు. నవంబర్ నెలలో ఇదే అత్యధికమని వారు వివరిస్తున్నారు. కాలుష్యం పెరగడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కళ్ళల్లో మంటలు, విపరీతమైన దురద, గొంతులో నొప్పితో ఇబ్బంది పడుతున్నారు. ఇక రాజధాని ప్రాంతం మొత్తం గాలి పీల్చడానికి అనువుగా లేకుండా పోయింది. దట్టమైన పొగ మంచు నగరాన్ని మొత్తం కమ్మేస్తోంది.. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 మార్క్ చూపించడం.. ఇది సివియర్ ప్లస్ కేటగిరీని సూచిస్తోందని అధికారులు చెబుతున్నారు. కాగా, ఢిల్లీలో పొగ మంచు, కాలుష్యం పెరిగిపోవడంతో భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

# 22, 23 తేదీల్లో భారత్‌కు పుతిన్

**న్యూఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన అవకాశాలను అన్వేషిస్తున్నాయని, అయితే అది ఇంకా ఖరారు కాలేదని దౌత్య వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జూలైలో ప్రధాని నరేంద్ర మోదీ మాస్కో పర్యటన సందర్భంగా పుతిన్‌ను కలిసినపుడు భారత్‌కు రావల్సిందిగా ఆయనను ఆహ్వానించారు. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఈ పరిణామాన్ని ధృవీకరించారు. పుతిన్ భారత పర్యటన తేదీలను త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. 2022లో రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చివరిసారిగా డిసెంబర్ 6, 2021న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి 21వ భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సు కోసం భారతదేశాన్ని సందర్శించారు. కాగా, ఇప్పటి వరకు పుతిన్ పర్యటనపై మీడియాలో వచ్చిన కథనాలపై భారత్ అధికారికంగా స్పందించలేదు. అక్టోబరు 22–23 తేదీల్లో ప్రధాని మోదీ రష్యాలో పర్యటించిన కొద్ది రోజుల తర్వాత పుతిన్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత పర్యటన రానుంది. రష్యా ఫెడరేషన్ అధ్యక్షతన కజాన్‌లో జరిగిన 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ రష్యా వెళ్లారు. ఈ ఏడాది జులైలో ప్రధాని మోదీ మాస్కోను సందర్శించారు. 2024లో తొలిసారిగా ఆ దేశాన్ని సందర్శించారు. 22వ భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశం నేపథ్యంలో ఈ పర్యటన జరిగింది. రష్యా మీడియా నివేదికల ప్రకారం, ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకు పాల్పడినందుకు పుతిన్‌కు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. రోమ్ శాసనం ప్రకారం, కోర్టు స్థాపక ఒప్పందం, ఎఅఅ సభ్యులు అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు, అనుమానితులను నిర్బంధించడానికి బాధ్యత వహిస్తారు. అయితే, భారతదేశం రోమ్ శాసనంపై సంతకం చేయలేదు. ఆమోదించలేదు. అందుకే పుతిన్ భారత్ పర్యటనను ఎంచుకున్నట్లు కథనాలు పేర్కొన్నాయి.



## ఆ వాయిస్ నాది కాదు.. అదంతా బీజేపీ కుట్ర..

## బిట్‌కాయిన్ వివాదంపై సుప్రియా సూలే



ఆమె అక్రమ బిట్‌కాయిన్ లావాదేవీలకు పాల్పడినట్లు బీజేపీ చేస్తున్న ఆరోపణలను ఎన్సీపీ నాయకురాలు సుప్రియా సూలే కొట్టిపారేశారు. బీజేపీ వెల్లడించిన ఆడియో క్లిప్స్‌లో ఉన్నది తన వాయిస్ కాదని, అదంతా బీజేపీ కుట్ర అని ఆమె చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసిన అనంతరం సుప్రీయా సూలే మీడియాతో మాట్లాడుతూ.. బిట్ కాయిన్ల గురించి ప్రచారంలో ఉన్న వాయిస్ నోట్స్, సందేశాలన్నీ నకిలీవని అన్నారు. కావాలనే బీజేపీ ఎంపీ సుధాంశు త్రివేది తనపై బురదజల్లే ప్రయత్నం చేశారని సూలే విమర్శించారు. ఈ విషయంలో ఎలాంటి ఆధారాలు లేవు కాబట్టి పోలీసులు తనను అరెస్టు చేయరనే నమ్మకం ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై ఇప్పటికే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేశానని, తనపై అసత్య ఆరోపణలు చేసినందుకు ఎంపీ సుధాంశు త్రివేదికి పరువునష్టం దావా నోటీసులు పంపానని వెల్లడించారు. ఈ విషయంపై ఎక్కడ సమాధానం చెప్పేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఈ ఆరోపణలపై ఎన్సీపీ నేత అజిత్ పవార్ మాట్లాడుతూ.. తన సోదరి సుప్రియా వాయిస్ ఎలా ఉంటుందో తనకు తెలుసునని అన్నారు. ఆడియో క్లిప్‌లలో ఆమె వాయిస్ డబ్బింగ్ చేసినట్లుగా లేదని.. దీనిపై విచారణకు మద్దతిస్తున్నానని పేర్కొన్నారు. మరోవైపు ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ తన కుమార్తెకు మద్దతు ఇస్తూ.. ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయగల సామర్థ్యం కేవలం బీజేపీకి మాత్రమే ఉందని విమర్శించారు. మంగళవారం బీజేపీ ఎంపీ సుధాంశు త్రివేది మీడియాతో మాట్లాడుతూ.. పలు ఆడియో క్లిప్‌లను వినిపించారు. సుప్రియా సూలే, మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే, మాజీ పోలీసు కమిషనర్, ఇతరులతో కలిసి అక్రమ బిట్‌కాయిన్ లావాదేవీలకు పాల్పడ్డారని ఆరోపించారు. మాజీ పోలీసు అధికారి, డీలర్‌కు మధ్య జరిగిన చాట్‌ల స్క్రీన్‌షాట్‌లను కూడా చూపించారు. ఎన్నికల ఫలితాలను ప్రతిపక్ష మహా వికాస్ అఘాడికి అనుకూలంగా మార్చడానికి కుట్ర పన్నారని ఆరోపించారు.

## మావోయిస్టు అగ్రనేత కీలక నిర్ణయం..



**భువనేశ్వర్ :** ఒడిశాలోని బెర్హంపూర్ జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్న మావోయిస్ట్ అగ్రనేత సవ్యసాచి పాండ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఒడిశా స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఎమ్ఏ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ చేయాలనుకుంటున్నట్లు ఆయన జైలు అధికారులకు తెలిపారు. ఈ నేపథ్యంలో బెర్హంపూర్ సర్కిల్ జైలు ఎస్పీ డీఎన్ బరిఖ్ బుధవారం స్పందించారు. జైల్లో మొత్తం ఆరుగురు ఖైదీలు ఉన్నత విద్యను అభ్యసించాలని నిర్ణయించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ ఖైదీలను సంబంధించిన పత్రాలను ఇప్పటికే యూనివర్సిటీకి పంపినట్లు ఆయన వివరించారు. వీరి పేర్లు యూనివర్సిటీలో ఎన్ రోల్ కాగానే.. ఈ కోర్సుకు సంబంధించిన స్టడీ మెటిరియల్ అందజేస్తామని చెప్పారు. జైల్లోనే వారు స్వయంగా చదువుకుని.. ఈ పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. రెండేళ్ల క్రితమే సవ్యసాచి పాండ ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా బీఏ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని జైలు ఎస్పీ గుర్తు చేశారు. అలా బీఏ పట్టా అందుకున్న.. ఆయన ఎమ్ఏ పట్టా అందుకునేందుకు కష్టపడుతున్నారని చెప్పారు. సవ్యసాచి పాండ వయస్సు ప్రస్తుతం 55 ఏళ్లు అని జైలు ఎస్పీ స్పష్టం చేశారు. ఏమ్ఏ చదువుతున్న వారిలో ఇద్దరు ఖైదీలు ప్రస్తుతం విచారణను ఎదుర్కొంటున్నారన్నారు. ఒడిశాలోని వివిధ జిల్లాల్లో జరిగిన విధ్వంసాల్లో మావోయిస్టు అగ్రనేత సవ్యసాచి పాండ ప్రమేయం ఉందనే అరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2014, జులై 14న పాండను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడికి స్థానిక కోర్టు జీవిత ఖైదు విధించింది. నాటి నుంచి ఆయన బెర్హంపూర్ జైల్లోనే శిక్షను అనుభవిస్తున్నారు. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులు లేని దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా ద్వయం లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో.. మావోయిస్టులను నిర్మూలించారు. జార?ండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో వీరి జాడ ఎక్కడ లేకుండా పోయింది. కానీ ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టుల ప్రభావం కొద్దిగా ఉంది. ఈ నేపథ్యంలో అబూజ్ మాడ్ లో మావోయిస్టుల ఏరివేతకు కేంద్రం కంకణం కట్టుకుంది. దీంతో ఇటీవల కాలంలో ఆ రాష్ట్రంలో వరుస ఎన్ కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. దాంతో మావోయిస్టులకు వరుస దెబ్బ మీద దెబ్బ పడుతుంది. ఇంకోవైపు మావోయిస్టులు లొంగిపోవాలని కేంద్ర ఇప్పటికే పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. జన జీవన స్రవంతిలో కలిసి.. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని మావోయిస్టులను రాష్ట్ర ప్రభుత్వాలు సైతం సూచించిన విషయం విధితమే.

## పెళ్లికి ఒప్పుకోలేదని.. స్కూల్ టీచర్‌ను చంపిన వ్యక్తి

**చెన్నై:** తమిళనాడులో దారుణం జరిగింది. తంజావూర్ జిల్లాలో 26 ఏళ్ల స్కూల్ టీచర్ రమణి హత్యకు గురైంది. 30 ఏళ్ల మదన్ అనే వ్యక్తి ఆమెను హతమార్చాడు. వివరాల్లోకి వెళ్తే.. మల్లీపట్టణం గవర్న్‌మెంట్ స్కూల్‌లో రమణి టీచర్‌గా పనిచేస్తున్నది. అయితే ఇటీవల రమణి, మదన్ కుటుంబ సభ్యులు పెళ్లి కోసం చర్చలు జరిపారు. కానీ పెళ్లి ప్రపోజల్‌ను రమణి నిరాకరించినట్లు తెలుస్తోంది. దీంతో ఆవేశానికి గురైన మదన్.. ఆమెపై అటాక్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వ్యక్తిగతమైన కక్షతో మదన్ దాడి చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు, అతన్ని విచారిస్తున్నారు. మెడలో తీవ్రగాయాలైన రమణిని.. ఆస్పత్రికి తరలించారు. కానీ ఆమె మార్గమధ్యంలోనే ప్రాణాలు విడిచింది. పెళ్లికి రమణి నిరాకరించడంతో.. ఆమె స్కూల్‌కు వెళ్లిన మదన్.. తన చేతుల్లో ఉన్న పదునైన ఆయుధంతో మెడపై అటాక్ చేశాడు.

## గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా ఢిల్లీ



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల కాలంలో కాల్పులు, హత్యా ఘటనలు తరచు చోటుచేసుకోవడంపై కేంద్ర ప్రభుత్వంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఘాటు విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి దిగజారిందంటూ కేంద్ర మంత్రి అమిత్‌షాను తప్పుపట్టారు. దేశరాజధాని గ్యాంగ్‌స్టర్ రాజధాని గా మారిందని అన్నారు. "ఢిల్లీ గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా మారింది. నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయింది. ఎప్పుడైనా కాల్పులు జరుపుతాం, ఎవరినైనా చంపుతాం, ఎవరినానా పొడుస్తాం అనుకుంటున్నారు. పోలీసులు అచేతనంగా ఉండిపోతున్నారు. ఢిల్లీ శాంతి భద్రతలు అమిత్‌షా చేతిలో ఉన్నప్పుడు ఢిల్లీవాసుల కోసం ఆయన ఏమి చేస్తున్నారు? శాంతిభద్రతల పరిస్థితి క్షీణించింది. దోపిడీలు, హత్యలు నిత్యకృత్యమవుతున్నాయి. అయినా సరే హెూం మంత్రికి ఎన్నికల ప్రచారం తప్ప మరొకటి పట్టడం లేదు" అని మీడియాతో మాట్లాడుతూ అతిషి అన్నారు. ఈశాన్య ఢిల్లీలోని సుందర్ నగ్రిలో గత వారం హత్యకు గురైన 28 ఏళ్ల యువకుడి కుటుంబాన్ని ముఖ్యమంత్రి పరామర్శించారు. అనంతరం ఆమె ఢిల్లీలోని శాంతిభద్రతల పరిస్థితిపై మీడియాతో మాట్లాడారు. హతుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు.

# కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం



**మహబూబ్‌నగర్ :** వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటా అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదల ను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువ. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న వరంగల్ సభలో ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాను. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్తాడేమో అనుకున్నాము కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మహబూబ్ నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్ధాల నోటికి మొక్కాలి. అబద్ధాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు ఏమీ కోల్పోలేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రైతుబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధును ప్రజలు కోల్పోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**ప్రతిపక్షంపై పగ.. ప్రజలకు దగా..**
**ఇదీ రేవంత్ రెడ్డి తీరు**

పరిపాలన చేయడం చేతకాక ఫ్రస్టేషన్‌లో తిట్ల పురాణం అందుకుంటున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రతిపక్షంపై పగ పెంచుకుని, ప్రజలకు దగా చేస్తున్నాడు.. ఇదీ రేవంత్ రెడ్డి తీరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కనబడ్డ దేవుడు, మసీదు, చర్చి మీద ప్రమాణం చేసి రుణమాఫీ చేస్తానని మాట తప్పాడు. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. అబద్ధాలు ఆడడమే రేవంత్ రెడ్డి డీఎన్ఏ. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. 10 ఏళ్లలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన వాళ్ళం. ఎన్ని తిట్లు అయినా మేము భరిస్తాం కానీ ప్రజలను మోసం చేస్తే మాత్రం ఊరుకోం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డివి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డివి. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి రూ. 4 వేల కోట్లతో పాలమూరు జిల్లాలో ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్ళు అందించింది కేసీఆర్. 30 లక్షల నుండి కోటి 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించే స్థాయికి తెలంగాణ చేరిందంటే అది కేసీఆర్ కృషి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కేటీఆర్ జైలుకే..



-మొదటిపేజీ తరువాయి

చేసినందుకు ఊచలు లెక్కపెడతారని హెచ్చరించారు. డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? తన బావమరిది తాగి తందనాలు ఆడితే కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యం దొరికితే కేసు పెట్టవద్దా? కేటీఆర్ ఉరుకులాటలు (పరుగులు) గమనిస్తూనే ఉన్నామని, ఎంత దూరం ఉరుకుతారో చూస్తానన్నారు. తన నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష అన్నారు. తానేమీ లక్షల ఎకరాలు సేకరించడం లేదని, నాలుగు గ్రామాల్లో 1,100 ఎకరాలను మాత్రమే సేకరిస్తున్నామన్నారు.

అభివృద్ధి ప్రాజెక్టుల కోసం సేకరించే భూమికి రైతులకు రెండు రెట్ల పరిహారం ఇస్తామన్నారు. భూములు తీసుకుని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా పరిహారం ఇవ్వకుండా తప్పించుకోమన్నారు. భూమి మార్కెట్ ధర రూ.10 లక్షలు ఉంటే రూ.30 లక్షల పరిహారం ఇస్తామన్నారు. నష్ట పరిహారం ఎక్కువ ఇస్తే భూయజమానులు తమ భూములు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తారన్నారు. పరిశ్రమలు రావాలంటే భూసేకరణ చేయాల్సిందేనన్నారు. తెలంగాణకు పరిశ్రమలు వద్దని బీఆర్ఎస్ కోరుకుంటుందా అని సీఎం ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉంటూ కుట్రలు చేశారంటూ కేటీఆర్‌పై రేవంత్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సక్రమంగా పరిహారం ఇవ్వలేదన్నారు. కుట్రలు చేసిన కేటీఆర్ ఊచలు లెక్కపెడతారంటూ హెచ్చరించారు. కేటీఆర్ చేసిన కుట్రలను గమనిస్తున్నామని రేవంత్ పేర్కొన్నారు. ఎంత ఎగురుతావో ఎగురంటూ చురకలంటించారు. కేటీఆర్ తన వైఖరి మార్చుకోవాలని రేవంత్ పరోక్షంగా సూచించారు.

భూసేకరణ చేసి... పరిశ్రమలు తెచ్చి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా భూసేకరణ జరిగిందని గుర్తు చేశారు. భూమిని కోల్పోతున్న రైతులకు మూడు రెట్ల పరిహారం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. కేసీఆర్‌కు తాను చెప్పేది ఒకటేనని... అసెంబ్లీకి రావాలని... అక్కడ అన్ని లెక్కలు చెబుతామన్నారు. 80 వేల పుస్తకాలు చదివావో కూడా మాట్లాడుదామని ఎద్దేవా చేశారు. రుణమాఫీ లెక్కలు కూడా చెబుతామన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఓడించినా కేసీఆర్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు.

తాము ఏడాదిలో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఒక్కటి తక్కువ ఇచ్చినట్లు నిరూపించినా తాను అక్కడే క్షమాపణ చెబుతానని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. కేటీఆర్, హరీశ్ రావు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని పనులు తాము చేస్తుంటే నొప్పి వస్తోందన్నారు. మీ నొప్పికి మా కార్యకర్తల వద్ద మందు ఉందని, త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగతి తేలుస్తామన్నారు. ఎన్నో ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ హయాంలోనే అన్నారు.

**కేసీఆర్ వేములవాడ రాజన్నను కూడా మోసం చేశారని ఆగ్రహం**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గం నుంచి ఆయనను రెండుసార్లు గెలిపిస్తే... ఈసారి కేంద్ర సహాయ మంత్రి కూడా అయ్యారని, కానీ కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లి గవ్వ తెచ్చారా? అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా? అని నిలదీశారు. అంతకుముందు మూడుసార్లు బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి కూడా చేసిందేమీ లేదని విమర్శించారు.

వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన ప్రజా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ... కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానన్నారు. కేసీఆర్ ప్రజలనే కాదు... వేములవాడ రాజన్ననూ మోసం చేశాడని మండిపడ్డారు. మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇక్కడకు వచ్చి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. దేశానికి పీవీ నర్సింహారావు వంటి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్ అన్నారు. పరిపాలన అంటే ఎలా ఉంటుందో ఆయన చూపించారన్నారు. తెలంగాణను ఇస్తామని సోనియా గాంధీ కరీంనగర్ గడ్డ నుంచే ప్రకటన చేశారని గుర్తు చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింప చేయడంలో కరీంనగర్ బిడ్డ జైపాల్ రెడ్డి కీలక పాత్ర వహించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎన్ని ఇబ్బందులు వచ్చినా నెరవేరుస్తుందని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్‌ను కరీంనగర్ నుంచి గెలిపిస్తే తెలంగాణ సాధించారని కితాబునిచ్చారు.

# రబీకి అయినా అందేనా?

-మొదటిపేజీ తరువాయి

ప్రధానమైనదిగా పేర్కొన్న రైతు భరోసా ( బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధం) కింద సాయమే చేయలేదు. గత ప్రభుత్వం రైతు బంధు కింద ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు వ్యవసాయ సీజన్లకు కలపికి ఎకరాకు రూ.10వేలు పెట్టుబడి సాయంగా అందించింది. ఈ మొత్తాన్ని ఎకరాకు రూ.7500 చొప్పున ఏటా ఎకరాకు రూ.15,000 పంటల పెట్టుబడుల కోసం అందిస్తామని పథకం పేరును మార్చి రైతు భరోసా అంటూ హామీ ఇచ్చింది. మరో అడుగు ముందుకేసి కేవలం రైతులకే కాకుండా.. కౌలు రైతులకు కూడా సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. రైతులు, కౌలు రైతులకు మాత్రమే కాకుండా.. రైతు కూలీలకు ఏటా రూ.12వేల సాయం అందిస్తామని హామీలు గుప్పించింది. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక రబీ, ఖరీఫ్ సీజన్లు ముగిసి ఇపుడు మరో రబీ సీజన్ ముంగిట ఉన్నారు. అధికారంలోకి వచ్చీ రాగానే నాటి రబీ లో గత ప్రభుత్వ మాదిరిగానే ఎకరాకు రూ.5వేల చొప్పున అందించింది. కానీ, ఖరీఫ్ లో పెట్టుబడి సాయం అందివ్వలేదు. రైతుల రుణమాఫీ చేసిన కారణంగా రైతు భరోసాను పక్కన పెటిందన్న విమర్శలు వ్యక్తం అయ్యాయి. కాగా, ప్రస్తుతం రైతులు రబీ (యాసంగి) పంటలకు సిద్ధమవుతున్న తరుణంలో రైతు భరోసాపై అన్నదాతల్లో ప్రశ్నలు మొదలయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేయడానికి విధివిధానాలు రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం



మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఎలాంటి భూములకు సాయం చేయాలి..? సాగు యోగ్యమైన భూములు ఎన్ని ఉన్నాయి..? రైతుల సంఖ్య ఎంత..? పెట్టుబడి సాయం ఎవరెవరికి అందివ్వాలి..? అన్న అంశాలే ప్రధాన ఎజెండాగా మంత్రి వర్గ ఉప సంఘం పనిచేసింది. వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం తమ పదేళ్ల పదవీ కాలంలో రైతు బంధు పథకాన్ని అమలు చేయడం మొదలు పెట్టాక 11 సార్లు రైతులు పెట్టుబడుల సాయం అందించింది. అయితే, గత ప్రభుత్వం సాగులో లేని భూములకు కూడా సాయం అందించింది. ఇలా పదకొండు విడతల్లో సాగులో లేని భూములకు అందించిన రైతు బంధు సాయం ఏకంగా రూ.25,672 కోట్ల రూపాయలు. ఇంత మొత్తాన్ని ఆదా చేసేందుకు సాగుబడిలోని భూములను మినహాయించేలా, పడావు భూములు, అధిక మొత్తం భూమి చేతుల్లో ఉన్న వారిని మినహాయించి అసలు సిసలు రైతులకే సాయం అందేలా నిర్ణయం తీసుకోవాలని మంత్రి వర్గ ఉప సంఘం సిఫారసు చేసినట్లు సమాచారం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తోంది. రబీ సీజన్ ముంగిట ఉన్న రైతుకు సర్కారు పదవీ కాలం ఏడాది పూర్తవుతున్న సందర్భంగానైనా కనికరిస్తుందా లేదా అన్న సంశయంలో రైతులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 157.43లక్షల ఎకరాల భూమి ఉంటే, 152.51లక్షల ఎకరాల్లో వివిధ రకాలైన పంటలు సాగవుతున్నట్టు ప్రభుత్వం లెక్క తేల్చింది. కాగా, ఈ భూమి అంతా 74.58 లక్షల మంది పట్టాదారుల చేతుల్లో ఉంది. వాస్తవానికి 90శాతం భూమి (56.11లక్షల ఎకరాలు) అయిదు ఎకరాల్లోపు పట్టాలు ఉన్నదే. అయిదు నుంచి పదెకరాల్లోపు 4.82లక్షల ఎకరాలు, పది నుంచి యాభై ఎకరాల మధ్య 1.17లక్షల ఎకరాల వరకు ఉంది. ఇపుడు రైతులు చేస్తున్న డిమాండ్ కూడా పదెకరాల్లోపు వ్యవసాయ భూములు ఉన్నవారికన్నా రైతు భరోసా సాయం అందించాలనే కావడం గమనార్హం. రాష్ట్రం మొత్తంలో భూ కమతాలు ఉన్న వారిలో పది ఎకరాల వరకు ఉన్న వారు ఏకంగా 97.83 శాతం మంది. పదెకరాల వరకు భూములున్న వారికి సాయం అందిస్తే రూ.1385 కోట్ల బడ్జెట్ అవసరం అవుతుందని ప్రభుత్వం లెక్క తేల్చింది. కనీసం వీరికైనా రబీలో సాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య అందరికి ఆదర్శం

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

పరీక్షల్లో పాసై మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన అయిల్వార్ సౌజన్య రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ రోజు మంత్రుల నివాస సముదాయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తో కలిసి కామారెడ్డి జిల్లా, మద్నూర్ మార్కెట్ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా.. మంత్రిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న అయిల్వార్ సౌజన్యను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు. రాజకీయాల్లో ఎక్కడో ఒకచోట మార్పు మొదలు కావాలని.. అది సౌజన్య నుంచే మొదలైందని.. అందరు ఈ విధానాన్ని పాటిస్తే ప్రజలకు జవాబుదారిగా ఉండొచ్చని ఆయన అన్నారు. సాధారణంగా రాష్ట్రంలో ఏ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నిక అయినా.. స్థానిక ఎమ్మెల్యేనో, మంత్రో సిఫారసు చేస్తారని.. కానీ, పరీక్షలు నిర్వహించి ప్రతిభ కలిగినవాళ్లు, చదువుకున్నవాళ్లు చైర్మన్ కావాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మంచి ప్రయత్నం చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు. మూడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముగ్గురు సీనియర్ లీడర్లతో కలిపి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నికకు కమిటీ వేసి, ప్రశ్నపత్రం రూపొందించి.. అందులో ఎక్కువ మార్కులు వచ్చిన టాపర్ ని చైర్మన్ చేయడం సహసోపేతమైన నిర్ణయమని, ఇది సమకాలిన రాజకీయాల్లో ఒక నూతన ఒరవడికి నాంది పలుకుతుందని ఆయన ఆశాభావంవ్యక్తం చేశారు. ప్రతీ ఎమ్మెల్యే ఇదే విధంగా ప్రయత్నిస్తే.. రైతులకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం ఉందని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాదు, గ్రామంలో, పంచాయితీ నిధులు దుర్వినియోగం కాకుండా గ్రామంలో నలుగురు వాలంటీర్లతో ఒక పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి నిధులు పక్కదారి పట్టకుండా మంచి ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొనియాడారు. రాజకీయాల్లో పారదర్శకత, జవాబుదారితనం లేకపోవడంతో దేశం వెనకబాటుకు గురవుతుందని, విద్య పెరిగిన ఈ రోజుల్లో ఇటువంటి ప్రయత్నాలు కారు చీకటిలో వెలుగుదివ్వెలుగా సమాజానికి మంచి సందేశం ఇస్తాయని ఆయన ప్రశంసించారు. డబ్బు ప్రమేయం పెరిగిపోయిందని రాజకీయాలకు దూరంగా ఉంటున్న యువతకు రాజకీయాల పట్ల ఒక నమ్మకాన్ని కలిగిస్తాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంతోషంవ్యక్తం చేశారు.

## వణుకుతున్న హైదరాబాద్




**హైదరాబాద్ :** తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో 3 రోజులుగా చలి తీవ్రత పెరిగిపోయింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరం చలికి వణికిపోతోంది. ఉత్తర, దక్షిణ భాగ్యానగరంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. తెలంగాణలో ఉష్ణోగ్రతలు పడిపోయి.. చలి తీవ్రత పెరిగింది. 3 రోజులుగా తెలంగాణలో ఇదే పరిస్థితి ఉంది. ఇటు హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాజేంద్రనగర్‌లో 12.4, బీహెచ్ఈఎల్‌లో 12.8 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇబ్రహీంపట్నం శివార్లలో 11.4 నమోదైంది. ఉత్తర, దక్షిణ హైదరాబాద్ ఏరియాల్లో 13 నుంచి 15 డిగ్రీలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక కోర్ హైదరాబాద్ సిటీలో పరిస్థితి కాస్త మెరుగ్గా ఉంది. ఆయా ప్రాంతాల్లో 17 నుంచి 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 8 రోజులు వాతావరణం ఇలానే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అటు తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని చాలాచోట్ల 10 నుంచి 12 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతుందని.. చిన్న పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి నుండి పిల్లలను రక్షించడానికి పిల్లలను వెచ్చని దుస్తులు వేయాలని.. వీలైతే లూజ్ ఉన్న దుస్తులు పైనుంచి మరొకటి వేయాలని వైద్యులు సూచిస్తు?నారు. చిన్న పిల్లలకు జలుబు కాకుండా చూసుకోవాలని.. చలికాలంలో జలుబు అయితే తగ్గడం కష్టంగా ఉంటుందని చెబుతున్నారు. నవజాత శిశువు విశ్రాంతి తీసుకునేలా, శ్వాస సమస్యలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేస్తున్నారు. చలికాలంలో వృద్ధులు తమ ఆరోగ్యంపై మరింత దృష్టి సారించాలని వైద్యులు చెబుతున్నారు. జలుబు, దగ్గు, ఆస్తమా వంటి వ్యాధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే.. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు, హృద్రోగ సమస్యలు, ఇతరత్రా రోగాలకు గురయ్యే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. చల్లటి వాతావరణంలో కీళ్లనొప్పులు పెరుగుతాయని.. చలిలో వైరల్ ఫ్లూ ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని చెబుతున్నారు. చలికాలంలో వేడినీళ్లు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆవిరి పడుతూ శ్వాసనాళాలను శుభ్రం చేసుకోవాలంటున్నారు. పాలు, పప్పులు, కూరగాయలు వంటి పోషకాలు, విటమిన్- సి కలిగిన పండ్లు తీసుకోవాలంటున్నారు. వృద్ధులు ఎక్కువగా విశ్రాంతి తీసుకుంటూ.. తగినంత నిద్రపోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. తేలికపాటి నడక, వ్యాయామం ఎంతో ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

## కాళేశ్వరం విచారణకు కేసీఆర్ రావాల్సిందేనా

-మొదటిపేజీ తరువాయి

5 వరకు ఇక్కడే ఉండి పలువురిని విచారించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పీసీ ఘోష్ కమిషన్..మాజీ సీఎం కేసీఆర్‌ను విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు అప్పుడు ఇరిగేషన్ మినిస్టర్‌గా పనిచేసిన హరీశ్ రావును కూడా విచారణకు పిలుస్తారని టాక్ వినిపిస్తోంది. అయితే ఈ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యుత్ కొనుగోళ్ల ఇష్యూలోనే కేసీఆర్‌ను ఇరికించే ప్రయత్నం జరిగింది. అప్పుడు విద్యుత్ కమిషన్ నోటీసులు ఇస్తే మాజీ సీఎం విచారణకు హాజరుకాలేదు. అంతేకాదు జస్టిస్‌నరసింహారెడ్డి కమిషన్‌కు విచారణార్హత లేదంటూ లేఖ రాశారు. న్యాయసూత్రాలకు విరుద్ధంగా కమిషన్‌ఏర్పాటైందని..అలాంటి కమిషన్‌ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేసీఆర్. దాంతో ఏకంగా విచారణ కమిషన్ చైర్మన్ నే మార్చాల్సి వచ్చింది సర్కార్ కు. మరి ఇప్పుడు కాళేశ్వరం విషయంలో కేసీఆర్ ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ పీసీ ఘోష్ కమిషన్ కేసీఆర్‌ను విచారణ పిలిస్తే వెళ్తారా.? కేసీఆర్ విచారణకు హాజరుకాకపోతే కమిషన్ ఎలా ముందుకు వెళ్తుందనేది ఉత్కంఠ రేపుతోంది. కాళేశ్వరం విచారణ కమిషన్ నుంచి..ఈ నెలాఖరున కేసీఆర్‌కు పిలుపు రాబోతుందన్న ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ విచారణకు వెళ్లకపోతే అరెస్ట్ చేస్తారన్న ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ అంత డేర్ చేస్తుందా అనేది చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తామని హంగామా చేసిన కాంగ్రెస్ఇప్పటికే డైలమాలో పడింది. లగచర్ల ఘటనలో కేటీఆర్ అరెస్ట్‌పై బ్యాక్ స్టెప్ వేసినా కాంగ్రెస్ పెద్దలు..ఫార్ములా ఈ రేస్ కేసులో గవర్నర్ అనుమతి రాగానే ఆయన్ను జైలుకు పంపుతామంటున్నారు. ఇంతలోనే కాళేశ్వరం విషయంలో కేసీఆర్ కార్నర్ చేసే ప్రయత్నం జరుగుతోందిఅయితే విచారణకు కేసీఆర్‌హాజరవుతారా? లేక జస్టిస్‌ఎల్.నర్సింహారెడ్డి కమిషన్‌కు లేఖ రాసినట్లుగా..జస్టిస్‌పీసీ ఘోష్‌కు లేఖ రాసి దూరంగా ఉంటారా? అన్న చర్చ సాగుతోంది.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం గల ప్రాంతాలు



**రాజేంద్రనగర్/శంషాబాద్/నార్సింగి,నవంబర్ 20** రాజేంద్రనగర్,నార్సింగి,షాపూర్ విద్యుత్ సెక్షన్ లలో వివిధ మరమత్తుల నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయా శిక్షణల అసిస్టెంట్ ఇంజనీర్లు తెలిపారు.

**రాజేంద్రనగర్ లో...**
రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఉప్పరపల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించడం,నిర్వహణ పనులను చేపట్టడం కోసం గురువారం ఉప్పరపల్లి ఇండోర్ స్టేడియం విద్యుత్తు సబ్స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఓటు వ్యూకాలనీ, అశోక్ విహార్ కాలనీ,జన చైతన్య కాలనీ ప్రాంతాలు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పరమారెడ్డి హిల్స్,సహారా హెూమ్స్, ఫోర్ట్ వ్యూ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.

**షాపూర్ లో...**
షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని శంకరాపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు,శంకరాపురం అగ్రికల్చర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తొండు పల్లి, సుభాషన గ్రీన్, ఇందిరమ్మ కాలనీ, భగీరథ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు.

**నార్సింగి సెక్షన్ లో..**
నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఇబ్రహీం భాగ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రాందేవ్ గూడ, వన్ మోర్ నగర్ కాలనీ,నెక్నాపూర్ విలేజ్,ఫెయిర్ ఫీల్డ్ కాలనీ,ఇవివికాలనీ,పైనీర్ ఎస్టేట్,వెంకటేశ్వర కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ వి.మణికంఠ తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు

## సర్వే చేయించుకోని వారు హెల్ప్ లైన్ ను వినియోగించుకోవాలి

**జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో ఇప్పటి వరకు సర్వే చేయబడని కుటుంబాలు తమ వివరాలను నమోదు చేయించుకునేందుకు హెల్ప్ లైన్ నంబర్ 8978180036 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని రెండు పడక గదుల ఇండ్ల సముదాయం లోని 23వ బ్లాకులో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూక్యా కవిత, కుమార్ నివాసాల్లో సర్వే కార్యకలాపాలను పరిశీలించి, సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్ కార్తీక్ నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు.

సర్వే వివరాలు
23వ బ్లాకు పరిధిలో మొత్తం 208 ఇండ్లు ఉండగా, ఇప్పటి వరకు 180 ఇండ్ల సర్వే పూర్తయిందని ఎన్యూమరేటర్ వివరించారు. రానున్న రెండు రోజుల్లో మిగిలిన ఇండ్ల సర్వే పూర్తి చేయాలి అని కలెక్టర్ సూచించారు. సర్వే నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ కలెక్టర్ ఎన్యూమరేటర్ కార్తీక్‌ను అభినందించారు.

**నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం...**
23వ బ్లాకు పరిధిలో నీటి సమస్యలపై స్థానికులు చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ స్పందించారు. నీటి నిల్వ ట్యాంక్ పరిశీలించి, సరఫరా కోసం మోటారును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని గుర్తించామని, విద్యుత్ అధికారులతో చర్చించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నోడల్ అధికారి సిద్ధార్థ, ఆర్డీఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


## గురువారం లగచర్లలో వామపక్షాల పర్యటన

**హైదరాబాద్ :** లగచర్ల ఫార్మా సిటీ ఘటనలో అమాయక రైతుల అక్రమ అరెస్ట్ లపై వాస్తవాలు పరిశీలించేందుకు వామపక్షాల ఆధ్వర్యంలో రేపు లగచర్ల పర్యటన చేపడుతున్నట్లు సీపీఎం తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు . సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన తమ్మినేని కాంగ్రెస్ , బీ ఆర్ ఎస్ పార్టీలు రైతుల ప్రయోజనాలను పక్కన బెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని ఆరోపించారు . హక్కుల సాధన కోసం అధికారుల పై దాడులు చేయాల్సిన అవసరం లేదన్నారు . గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో సైతం రైతుల నుండి భూ సేకరణ పారదర్శకంగా చేయలేదని ప్రస్తుతం కాంగ్రెస్ అదే బాటలో నడుస్తుందని మండిపడ్డారు . లగచర్ల ఫార్మా సిటీ కోసం ప్రజలు , రాజకీయ పార్టీల అభిప్రాయాలు తెలుసుకోకుండానే నోటిఫికేషన్ ఇచ్చారని , మార్కెట్ రేట్ కన్నా తక్కువగా భూములు లాక్కునే ప్రయత్నం చేయడం , దాడి ఘటనలో కాంగ్రెస్ వర్గం , బీ ఆర్ ఎస్ వర్గం అని విభజించి కేసులు పెడుతున్నారని వాస్తవాలు పరిశీలించేందుకు లగచర్ల పర్యటన చేపడుతున్నట్లు తెలిపారు . తమ పర్యటనలో తేలిన విషయాలను సీఎం ని కలిసి వివరిస్తామని దొర్లిన తప్పిదాలను సరి చేయాలని కొరతామన్నారు . రైతుల సమస్యలను వివరించి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని ప్రభుత్వం నుండి స్పందన లేకపోతే సమస్యల పై తమ ప్రజాపోరాటం కొనసాగిస్తామని ముందు ముందు మరిన్ని కార్యచరణలను తప్పవని హెచ్చరించారు .

## గ్రంథాలయాలను బలోపేతం చేద్దాం

**గద్వాల జోగులాంబ :** విద్యార్థులు పాఠనాశక్తి పెంచుకోవడం వల్ల మంచి ఆలోచన కలుగుతుందని దానివల్ల మెరుగైన సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిపిఓ శ్యాంసుందర్ తో కలిసి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయ బలోపేతానికి గ్రామపంచాయతీల నుండి వచ్చే సెస్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నూతన భవన నిర్మాణ పనులు పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇతర ప్రాంతాలలో మున్సిపాలిటీలలో గ్రంథాలయాలు అన్ని సౌకర్యాలతో కూడుకున్నవని ఇక్కడ గ్రంథాలయ ఏర్పాటు చేస్తే అన్ని ఏర్పాట్లు ఉండేలా కృషి చేస్తామన్నారు. ప్రత్యేకంగా పాఠకులకు గదులు రికార్డు గది ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేలా చూస్తామన్నారు. గతంలో గ్రంథాలయాలలో దినపత్రికలు నవలలు మాత్రమే ఉండేవని ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలుసుకునే వారమని అన్నారు.

# పరిశోధనలో సివి రామన్ ఘనత



విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెప లాడించిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్ ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహెూన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తిల్లో సర్ సీవీ రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నంలోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్ లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాస్కై కలకత్తా ప్రభుత్వ ఆర్థిక శాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే... పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్ లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డ పైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. "నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు. "విజ్ఞాన శాస్త్ర సారాంశం ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మధించి వేస్తాయి" అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడ్కెనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే "విజ్ఞానం అత్యుత్తమ్మైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు. మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ ధైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గత మవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్దాంతం. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్ధాంతాల ద్వారా రుజువు చేశారు. రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింప జేశారు. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులప్కై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించాడు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించాడు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో "నైట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్య మనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమ్కెనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు. అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్ కు ఎన్నో గౌరవ డాక్టరేట్లు లభించాయి. 1924 లో ఇంగ్లండ్ "రాయల్ సొసైటీ" సభ్యుడయ్యాడు. 1928 లో రామన్ కు "సర్" బిరుదు దక్కింది. 1947 లో ప్రతిష్టాత్మకమ్కెన "ఫ్రాంక్లిన్ మెడల్" లభించింది. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్థ్యంతో ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. 1987 ఫిబ్రవరి నుండి ప్రతీ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారకంగా జరుపుతోంది. రామన్ నూటికి నూరుపాళ్ళూ భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి స్కెన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్స్ రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్స్ లో, పారిశ్రామిక రంగం లోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రో స్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957 లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణ పై జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరు లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించారు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూ రులో రామన్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్స్ అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది.

# మానవ జీవన విధానంపై టెలివిజన్ ప్రభావం

1996 నవంబర్ 21, 22 తేదీలలో ఐక్యరాజ్య సమితి మొదటి ప్రపంచ టెలివిజన్ ఫోరమ్‌ను నిర్వహించింది, దీనిలో ప్రముఖ మీడియా ప్రముఖులు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో సమావేశమై నేటి మారుతున్న ప్రపంచంలో టెలివిజన్ గురించి పెరుగుతున్న ప్రాముఖ్యతను చర్చించారు. అందుకే నవంబర్ 21ని ప్రపంచ టెలివిజన్ దినోత్సవంగా ప్రకటించాలని మహాసభ నిర్ణయించింది. అప్పటి నుండి నవంబర్ 21 న ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. టీవీ అద్భుతమైన ఆవిష్కరణలలో ఒకటి. మానవ జీవన విధానం పై ప్రభావాన్ని సృష్టించిన ఏకైక ఎలక్ట్రానిక్ మీడియా ఇది. టెలివిజన్" (దూర దర్శన్) అనునది సుదూర ప్రాంతాలకు ఒక మాధ్యమం ద్వారా చలన చిత్రాలను, ధ్వనిని ఒకేసారి గ్రహించగలిగే సాధనం. దీనిద్వారా దృశ్య, ధ్వని సమాచారాన్ని ఒకేసారి గ్రహించవచ్చు. ఇది నలుపు-తెలుపు, రంగుల్లో చిత్రాలను చూపించే సాధనం. టెలివిజన్ అనే పదమునకు మూలం లాటిన్, గ్రీకు పదాలు. "దూర దృష్టి" అనే అర్థం వచ్చే గ్రీకు పదం. టెలి అనగా దూరం, లాటిన్ పదం విజియో అనగా దృష్టి అని అర్థము. విద్యుత్ సహాయంతో వార్తల్ని పంపే టెలిగ్రాఫ్ కనుక్కోబడిన రోజుల్లోనే బొమ్మల్ని కూడా ఇలా పంపడానికి వీలవుతుందా అని అలెగ్జాండర్ బెయిన్ అనే స్కాట్?లాండ్ మనో వైజ్ఞానిక శాస్త్రజ్ఞుడు ప్రయత్నిం చాడు. దీనికోసం 1842 లో ఇతడు రూపొందించిన చిన్ని యంత్రాన్ని బేక్?వెన్ అయిదేళ్ళ తరువాత మెరుగు పరచాడు. ఈ యంత్రంలో ప్రసారిణి, రిసీవర్ అనే రెండు స్థూపాలుంటాయి. దాదాపు అర్థ శతాబ్దం తరువాత ఆర్థర్ కార్న్ అనే జర్మన్ భౌతిక శాస్త్రజ్ఞుడు ఈ పద్ధతిని మెరుగు పరిచాడు. ప్రసారిణిలో సూదికి బదులు పోటో ఎలక్ట్రిక్ సెల్ ని ఉపయోగించాడు. ప్రసారం చేయాల్సిన బొమ్మ వివిధ భాగలపై క్రమంగా కాంతిని పడనించాడు. ఇలా చేయడాన్ని "స్కానింగ్" అంటారు. వివిధ భాగాల కాంతి తీవ్రతలకు అనుగుణంగా విద్యుత్ ప్రవాహంలో మార్పులు సంభవిస్తాయి. ఈ విద్యుత్తును రిసీవర్కి పంపిస్తారు. మారుతున్న విద్యుత్ కి అనుగుణంగా ఇక్కడ ఓ చిన్న దీపం వెలుగుతూ, దాని కాంతి తీవ్రతలో హెచ్చు తక్కువలు ఏర్పడతాయి. తిరుగుతున్న స్థూపం చుట్టూ అతికించ బడిన ఫొటోగ్రాఫీ కాగితంపై ఈ కాంతి పడినప్పుడు ప్రసారిణిలో వుండే బొమ్మలాంటి ప్రతిబింబం నిర్మించ బడుతుంది. ఇలాంటి పద్ధతి ఇప్పుడు కూడా వినియోగిస్తున్నారు. పోలీసు శాఖకీ, వార్తాపత్రికలకీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంది. వార్తలకు సంబధించిన పోటోలను వివిధ నగరాల నుండి వెలువడే పత్రికల్లో ఏక కాలంలో ముద్రించటానికి ఈ పద్ధతి బాగా ఉపకరిస్తుంది.



అమెరికా లోని కొన్ని పత్రికా సంస్థలు ఈ పద్ధతి ద్వారా మొత్తం వార్తా పత్రికలనే పేజీల వారీగా ప్రసారం చేయటం 1950 నుంచి వాడుకలో ఉంది. స్కానింగ్ విధానము దిశలో మొదటి ప్రయోగం 1883 లోనేజరిగింది. బెర్లిన్ విశ్వవిద్యాలయంలోని పోల్ నివ్ కో అనే విద్యార్థి కాస్త మొరటుగా ఉండే స్కానింగ్ సాధనాన్ని నిర్మించాడు. ముఖ్యంగా రెండు ఆవిష్కణలు అతని ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేశాయి. మొదటికి టెలిఫోన్. సెలేనియం అనే లోహంపై సూర్యకాంతి పడి నప్పుడు దానిగుండా విద్యుచ్ఛక్తి మరింత సులువుగా ప్రవహిస్తుందనే విషయాన్ని కనుక్కోవడం రెండోది. దీని ఆధారంగానే ఫోటో ఎలక్ట్రిక్ సెల్ నిర్మించబడినది. సెలేనియం పై పడే కాంతి తీవ్రతలలో తేడాలను బట్టి విద్యుత్ ప్రవాహం మారుతుంది. గనుక ఒక దృశ్యాన్ని ఈ సిద్ధాంతం ఆధారంగా ప్రసారం చేయాలని నివ్ కో ప్రయత్నించాడు.దృశ్యాన్ని చిన్నచిన్న భాగాలుగా చేసి, వాటిని ఓ క్రమ పద్ధతిలో వేగంగా స్కాన్ చేయాలి. వాటి కాంతి తీవ్రతల తేడాను బట్టి ప్రవహించె విద్యుత్ పరిమాణంలో మార్పులు ఏర్పడతాయి. రిసీవర్ లో ఈ విద్యుత్తుని మళ్ళీ కాంతిగా మారిస్తే, తెరపై తొలిదృశ్యాన్ని నిర్మించవచ్చు. ఈ సిద్ధాంతం ఆధారంగా నిప్కో నిర్మించిన పరికరానికి విద్యుత్ దూరదర్శిని అని పేరు పెట్టారు.క్రూక్స్ అనే శాస్త్రజ్ఞుడు నిర్మించిన కాథోడ్ కిరణ నాళాన్ని స్ట్రాన్?బర్గ్ విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ బ్రాన్ మెరుగుపరిచాడు. కిరణ నాళంలో ఒక వైపున వుండే తెరని కొన్ని రసాయనిక పదార్థాలతో పూస్తే దానిపై ఎలక్ట్రాన్ లు పడినపుడు కాంతివంతమైన చుక్కలు ఏర్పడతాయని బ్రాన్ కనుగొన్నాడు. బ్రాన్ నాళం అనబడే ఈ పరికరం 1897 లో తయారైంది. ఈ సూత్రం ఆధారంగానే జూలియన్ ఎల్?స్టర్, హాన్స్ గైటర్ అనే ఇద్దరు జర్మన్ శాస్త్రజ్ఞులు సెలేనియం కంటే అతి వేగంగా, సమర్థవంతంగా పనిచేసే ఫోటో ఎలక్ట్రిక్ సెల్ ని నిర్మించారు. స్కాట్లండ్ కు చెందిన ఓ క్రైస్తవ మతాధికారి కొడుకు జాన్ లోగీ బెయిర్డ్ కొన్ని ఆకారాల్ని సుమారు మూడు మీటర్ల దూరందాకా ప్రసారం చేయడంలో కృతకృత్యులయ్యాడు. తరువాతి పరిశోధనల ఫలితంగా 1925 అక్టోబరు 2 వ తేదీన ఓ కంపెనీలో పనిచేసే అబ్బాయి ముఖాన్ని ప్రసారంచేయగా, ఈ చిత్రాన్ని పక్క గదిలోని రిసీవర్లో చూడటం జరిగింది. కొన్ని నెలల తర్వాత, అతడు తన పరికరాన్ని వైజ్ఞానిక సంఘ సభ్యులకూ, పత్రికా విలేఖరులకూ ప్రదర్శించాడు. అనేక విఘ్నాలు ఏర్పడినా పార్లమెంట్ వత్తిడి మూలంగా 1929 లో బి.బి.సి ప్రయోగాత్మకంగా టెలివిజన్ కార్యక్రమాల్ని ప్రసారం చేయటం మొదలుపెట్టింది. టెలివిజన్ ప్రసారాల్ని క్రమంగా ప్రసారం చేయడం లండన్ లో 1936 నవంబర్ 2 వ తేదీన ప్రారంభమైనది. ఒక వారం ప్రసారం బెయిర్డ్ పద్ధతిలో జరిగితే మరుసటి వారం జ్యోరికిన్ పద్ధతిలో జరిగుతుండేవి. రెండు పద్ధతుల్ని మార్చి మార్చి వాడాక జ్యోరికిన్ పద్ధతినే తుదకు ఎన్నుకున్నారు. ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికాలో టెలివిజన్ కు అంకురార్పణ జరిగింది. యుద్ధం ముగిసిన తరువాత టెలివిజన్ రిసీవర్ ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. 1960 నాటికి దేశంలో మూడింట రెండు వంతుల జనాభా టెలివిజన్ కార్యక్రమాల్ని తిలకించటానికి వీలైంది. విన్న విషయాల కంటే కళ్లకు కట్టినట్టు చూసిన కార్యక్రమాల ప్రభావం మూలాన రేడియో తెరమరుగై, టెలివిజన్ విశ్వరూపం ధరించి ప్రపంచ మంతటా వ్యాపించటం మొదలైంది. ఆధునిక ప్రజాస్వామ్యంలో ఇది కీలక సాధనం. సాంకేతిక ప్రగతి ఊహించలేని స్థాయికి ఎదిగింది. చేయిలో ఉంచుకోవటానికి వీలైన పరిమాణంలో టెలివిజన్ సెట్ ని 1952 లో తయారు చేశారు. మొదట నలుపు తెలుపు దూరదర్శినిలు మాత్రమే వచ్చాయి. కొంతకాలానికి రంగుల దూరదర్శిని వాడకంలోకి వచ్చింది.పెద్ద సాధారణ టీవీ నుండి స్మార్ట్, సొగసైన టీవీ వరకు టీవీ అసాధారణమైన వృద్ధిని సాధించింది. టీవీ సిగ్నల్స్ కూడా అనలాగ్ నుండి డిజిటల్ గా మార్చబడ్డాయి. ఈ రోజు (హై డెఫినిషన్) టీవీ, ఐపిటివి, మొబైల్ టివి మరియు 3 డి టివి ఉన్నాయి.ఈ రోజు టీవీ ప్రసారం, కమ్యూనికేషన్, కంప్యూటర్ల కలయికకు ఇది ఒక అద్భుతమైన ఉదాహరణ. భారత్‌లో టీవీ ప్రసారాలను 1972లో ఢిల్లీలో చిన్నగా భూస్థిత నెట్‌వర్క్ ను ప్రస్తుతం దూదదర్శన్ ప్రారంబించి, 1984 నాటికల్లా కలర్ ప్రసారాలను ప్రవేశ పెట్టారు. రామాయణం, మహా భారత్, భారత్ ఏక్ ఖోజ్, రజని వంటి గొప్ప సిరీయళ్లను చూపారు. 1990 తరువాత అంతర్ జాతీయ చానల్స్ ఉపగ్రహ ప్రసారాలు ప్రారంబించినా1995 లో ప్రాంతీయ చానల్స్ రాకతో కేబుల్ టీ.వి వ్యవస్థ ప్రారంభమైయింది.

# వండ్ల కొనుగోలు కేంద్రాన్ని బెల్లంపల్లి మేరకు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బెల్లంపల్లి,నవంబర్20(సూర్యరేఖ)** బెల్లంపల్లి,నెన్నెల మండలంలోని మైలారం గ్రామంలో,డీసీఎంఎస్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ వారు మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు.గ్రేడ్ వన్ వడ్లకు రూ.2320 సాధారణ వడ్లకు రూ.2300,సన్న వడ్లకు రూ.500 బోనస్ గా చెల్లించనున్నట్లు తెలిపారు.కావున రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వం తీసుకుంటుందని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెన్నెల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్ ,గొల్లపల్లి మాజీ ఎంపిటిసి బొమ్మెన హరీష్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న,సీనియర్ నాయకులు గురునాధం మల్లాగౌడ్,మంచెర్ల వెంకటేశ్, బొమ్మెన రాజాగౌడ్,మురళీ గౌడ్,సతీష్,తిరుపతి, రాజేష్, యువకులు సందనవేనీ,కిరణ్,సాయి,రమేష్, జంబి చందు, కొమ్ము సాయి,కొండ రాజు,కమ్మరి నగేష్,రైతులు వెలుపుల అంకుల్,కొమ్ము బిరు,బర్ల మల్లయ్య,పోషయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సదాశివ ఇండస్ట్రీ ప్రారంభోత్సవం..

**హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు**



**నిజాంపేట,నవంబర్20(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో బుధవారం సదాశివ ఇండస్ట్రీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు.రఘునందన్ రావును సదాశివ ఇండస్ట్రీ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. మండల ప్రజలకు రైస్ మిల్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి,రాజిరెడ్డి,నవీన్ రెడ్డి,మణిదీప్, గంగాధర్, రాజేందర్ రాజిరెడ్డి,రమేష్,పంజా మహేందర్, నసీరుద్దీన్,రవీందర్ రెడ్డి,వినోద్,శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి గిరిజన గురుకుల కళాశాలలో ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..




**కొల్చారం,నవంబర్ 20 (సూర్యరేఖ)** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలని పురస్కరించుకుని మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో గల గిరిజన గురుకుల కళాశాల(టిజిటిడబ్ల్యుయుఆర్జెసి)లో పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల(పాఠశాల)లో విద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖనం,క్విజ్ వంటి పోటీలతో పాటు పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు.అనంతరం పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.ఫణి కుమార్ మాట్లాడుతూ...విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం కోసం కళాశాలలో గ్రంథాలయం ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించామని,పుస్తక ప్రదర్శ ఏర్పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని,కాగా ఈ గ్రంథాలయంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కలిగే విధంగా డిక్షనరీలు,కథలు,జీవిత చరిత్రలు,విజ్ఞాన,సామాజిక,చరిత్ర,మనోవికాసం,ఆటలు వ్యాకరణ సంబంధిత,పోటీ పరీక్షల ప్రత్యేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా గ్రంథపాలకుడు డి.కొండల్ రెడ్డి,అధ్యాపకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ





**రామాయంపేట,నవంబర్20 (సూర్యరేఖ)** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) బుధవారం మెదక్ నియోజకవర్గం రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగింది. మాలోత్ భాస్కర్ పెద్ద తండా రూ 36 వేల చెక్కును అందజేయడం జరిగింది.చిగుళ్ల భాగ్య రూ.11,500 వేల చెక్కులను అందజేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...వేలాది మంది పేద,మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కోనాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడి సిద్ధిరాములు,పిఎసిఎస్ డైరెక్టర్ గడ్డం సురేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల అంజయ్య,చాకలి భీమయ్య,కేతావత్ మహేందర్, బన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ.





**నిజాంపేట, నవంబర్ 20 (సూర్యరేఖ)** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారుతి,పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట గ్రామానికి చెందిన నాయిని రవి రూ.19 వేలు,రవళి రూ.15 వేలు,రేగుల ఎల్లవ్వ రూ.85 వేలు,మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన జెల్లా మారుతి కిరణ్ గౌడ్ రూ.20, వేలు,సౌడ రాణి రూ.8500 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిజాంపేట మండలాని కి సంబంధించి 23 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చాయన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యేకు మండల గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్,మోహన్ రెడ్డి,రాజేందర్ గౌడ్ రాజిరెడ్డి, భూమాగౌడ్,తలహా,జెల్ల లక్ష్మణ్ గౌడ్, శివలింగం గౌడ్, వెంకటస్వామిగౌడ్,సౌడ బాలరాజు, పర్షి, యాదగిరి గౌడ్,పొన్నబోయిన స్వామి,తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్

**నిజాంపేట,నవంబర్20(సూర్యరేఖ)** మండల పరిదిలోని నందిగామ గ్రామంలో సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రానికి జిల్లా వ్యవసాయ అధికారి ఎం.గోవింద్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వరి కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.అదేవిధంగా వరి ధాన్యము ను రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వరి ధాన్యమును కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, రైతులు



పాల్గొన్నారు.


## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉత్సాహభరితంగా కొనసాగుతున్న విద్యార్థుల అంతర్ కళాశాలల క్రీడలు ఆటల పోటీలు..




**రాజేంద్రనగర్,నవంబర్20** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థుల అంతర్ కళాశాలల క్రీడలు,ఆటల పోటీలు రెండవ రోజు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి.ఈ పోటీలలో 11 కళాశాలకు చెందిన దాదాపు 450 మంది క్రీడాకారులు పాల్గొని వారి ప్రతిభను కనబరుస్తున్నారు.ఇందులో భాగంగా రెండవ రోజు వివిధ క్రీడలను నిర్వహించారు.ఫుట్ బాల్,వాలీబాల్ క్రీడలో అశ్వరావుపేట,రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు,బాల్ బ్యాడ్మింటన్ లో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల,సంగారెడ్డి అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సెమీఫైనల్ కి చేరుకున్నారు.బాలికల విభాగంలో వాలీబాల్ లో రాజేంద్ర నగర్,టెన్నికాయిట్ లో జగిత్యాల,అశ్వరావుపేట,టేబుల్ టెన్నిస్ లో అశ్వ రావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థినులు సెమీఫైనల్ కి చేరుకున్నారు.ఈ క్రీడల్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి.నరేంద్ర రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడుతున్నాయి.


## సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి..

**బెల్లంపల్లి 20వ వార్డులో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన కలెక్టర్..**



**బెల్లంపల్లి,నవంబర్ 20(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందిగా చేపట్టాలని బెల్లంపల్లి కలెక్టర్ దీపక్ కుమార్ అధికారులను ఆదేశించారు.సమగ్ర కుటుంబ సర్వే బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బుధవారం బుడిది గడ్డ బస్తీలో కలెక్టర్ దీపక్ కుమార్,ఆర్డిఓ హరికృష్ణ,కమిషనర్ శ్రీనివాసరావు,30వ వార్డు కౌన్సిలర్ గోషీక రమేష్,లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పుగా లేకుండా నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ముందుచూపుతో రాష్ట్రంలో కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం శుభపరిణామం అని అన్నారు.ఈ సర్వే వల్ల ఎవరికి నష్టం ఉండదని, ప్రజలందరూ స్వచ్ఛందంగా,సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త వివాహ శుభకార్యానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన నాతరి స్వామి..



**బెల్లంపల్లి,నవంబర్20 (సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల ప్రముఖ వ్యాపారవేత్త దుగ్యాల ప్రదీప్ రావు,చందన వివాహానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ టిపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్ హెచ్ ఓ కుమారస్వామి,బెల్లంపల్లి ఎస్ హెచ్ ఓ దేవయ్య,తాండూర్ మండల కాంగ్రెస్ నాయకులు మహేందర్ రావు, సూరం రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఈసా,సారంగి శంకర్, జర్నలిస్ట్ రంగసాగర్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పుస్తె మెట్టెలు అందజేత..



**శివంపేట్,నవంబర్20 (సూర్యరేఖ)**నిరుపేద వధువు వివాహానికి మానవతా దృక్పథంతో పుస్తే మట్టెల పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.శివంపేట్ మండలంలోని పిలుట్ల గ్రామానికి చెందిన ఇరాన్ రాజు నూతన దంపతులకు పుస్తె మెట్టెలను ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అందజేశారు.పిలుట్ల గ్రామానికి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మరింత సేవ చేస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ ఉప అధ్యక్షుడు పిల్లి శివకుమార్, బబ్బురి వెంకటేష్, ముంద్రాతి బుచ్చి బాలేష్, బొంమిడాల మురళి,దొడ్లే అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# శివరాంపల్లిలో షార్ట్ సర్క్యూట్‌తో వస్త్ర దుకాణం దగ్ధం..ఎగిసిపడిన అగ్నికీలలు





**భారీగా ఆస్తి నష్టం..**


**రాజేంద్రనగర్,నవంబర్ 20** విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో వస్త్ర దుకాణం దగ్ధమైంది.ఈ సంఘటన బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి మార్కెట్ రోడ్డులో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లిలో చోటుచేసుకుంది.రూ.20 లక్షల వరకు సరుకులు మొత్తం కాలిబూడిదయ్యాయి. పోలిసులు,స్థానికుల కథనం ప్రకారం..శివరాంపల్లికి రవికి చెందిన శ్రీ లక్ష్మి క్లాత్ అండ్ బ్యాంగిల్స్ షాపు ఉంది. బుధవారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ కారణంగా షాపులో అగ్ని ప్రమాదం జరిగి షాపు మొత్తం దగ్ధమైంది. వెంటనే స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపు చేశారు.అప్పటికే షాప్ లో ఉన్న బట్టలు మొత్తం పూర్తిగా కాలిపోవడంతో జరగాల్సిన నష్టమంతా జరిగిపోయింది.బట్టల షాపులో చెలరేగిన మంటల పొగకు చుట్టుపక్కల ప్రాంతాలన్నీ దట్టంగా పొగలు అలుముకోవడంతో స్థానికులంతా ఉక్కిరి బిక్కిరి అయ్యారు.ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు కాని ఆస్తి నష్టం 20 లక్షల వరకు జరిగి ఉంటుంద ని యజమాని తెలిపారు.అగ్ని ప్రమాద స్థలాన్ని అత్తాపూర్ సిఐ వెంకట్రాంరెడ్డి పరిశీలించారు.ఈ అగ్ని ప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగానా లేక



మరో కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకొని దుకాణ నిర్వాహకులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, మాదూరి ప్రభాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ..

**నిజాంపేటఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి**




**నిజాంపేట,నవంబర్20(సూర్యరేఖ)** మండల కేంద్రంలో బుధవారం స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు తప్పకుండా సీటు బెల్ట్ ధరించాలన్నారు. అలాగే ఆర్.సి,లైసెన్స్,ఇన్సూరెన్స్, తప్పనిసరి కలిగి ఉండాలన్నారు.వాహనానికి సంబంధించిన పేపర్లు వెంట ఉంచుకోవాలని వాహనదారులు సూచించారు.18 సంవత్సరాలలోపు లైసెన్స్ లేని వారికి వాహనాలను ఇవ్వరాదని, ఒకవేళ మైనర్ బాలురు వాహనాలు నడిపితే వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తల్లిదండ్రులకు సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, కానిస్టేబుల్ రజాక్,రాజు నవీన్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి స్పందన పట్ల హర్షం..



**అందోల్,నవంబర్20 (సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికొడు మండల పరిధిలోని కోడూరు గ్రామములో సర్వే ఇష్టరాజ్యంగా చేస్తున్నరని,ప్రతి పక్ష నాయకులకు సమాచారం ఇవ్వడం లేదని కొడూరు గ్రామ తాజ మాజి సర్పంచ్ యం.క్రిష్ణ ఆరోపించారు. వెంటనే ఈ విషయంపై అదనపు కలెక్టర్ విచారణకు ఆదేశించడం జరిగింది.దానితో బుధవారం 2వ తేదీ అదనపు కలెక్టర్ కోదూరు గ్రామాన్ని సందర్శించి అధికారుల పనితీరుపై అగ్రహం వ్యక్తం చేసారు.ప్రతి ఇంటికి గడప గడపకు వెళ్లి సర్వే చెయాలనీ లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# అనుమానాస్పదస్థితిలో గుట్టపై నుండి దూకిన వ్యక్తికి తీవ్ర గాయాలు





**యాచారం,నవంబర్20(సూర్యరేఖ)** అనుమానాధస్పద స్థితిలో ఓ వ్యక్తి గుట్టపై నుండి దూకి తీవ్ర గాయాల పాలైన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...హైదరాబాద్ మౌలాలి హౌసింగ్ బోర్డ్ కు చెందిన ఏలూరి రామాంజనేయులు (32) వృత్తిరీత్యా కూలి పని చేసుకునేవాడు.మంగళవారం హైదరాబాదు నుండి స్కూటీపై కందుకూరు మండలం మీరా?న్ పేట వరకు చేరుకొని అక్కడ స్కూటీలో పెట్రోల్ అయిపోవడంతో కాలినడకన యాచారం మండల పరిధిలోని అయవారిగూడ అనుబంధ గ్రామమైన ఏనేకింది తండా గుట్ట పైకి వెళ్లి జై ఆంజనేయని అంటూ గుట్టపై నుంచి కిందకు దూకే క్రమంలో మధ్యలో చిక్కు పోయినాడు అని తెలిపారు. స్థానికులు కాలకృత్యాలకు వెళ్లే సమయంలో గుట్టపై నుంచి ఆరుపుల చప్పుడు విని ఎవరో ఉన్నాడని తెలుసుకున్నారు. పోలీసులకు సమాచారం చేరవేయడంతో ఎస్సై మధు సంఘటన స్థలానికి చేరుకొని కానిస్టేబుల్ శంకర్, శేఖర్ హెచ్ జిలు మహేందర్, తిరుపతి, స్థానికులు సభావత్ వినోద్,విజయ్,పాండు క్షతగాత్రుని రక్షించి గుట్టపై నుండి కిందికి తీసుకువచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు పూర్తి వివరాలు సేకరించి క్షతగాత్రున్ని హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. బాధితుని కాపాడిన పోలీస్ సిబ్బందికి, స్థానికులను ప్రశంసించారు.

## మూసీనది విషయంలో అనవసర రాద్ధాంతం

**గుజరాత్ కో న్యాయం.. తెలంగాణకు ఒక న్యాయమా..?**


**అభివృద్ధి కోసం నిధులు తేవాలి**

**టీపీసీసీ జిల్లా అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్**



**రామాయంపేట,నవంబర్20(సూర్య రేఖ)** మూసీనది విషయంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతాలు చేయడం ప్రతిపక్షాలకు తగదని మెదక్ జిల్లా టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ ఆరోపించారు.ఈ మేరకు బుధవారం ఆయన విలేకరితో మాట్లాడుతూ. గతంలో గుజరాత్ లో ఒక నది ప్రక్షాళన చేస్తే నోరు మెదపని ప్రతిపక్షాలు ఇప్పుడు ప్రజల కోసం ఉపయోగపడే మూసీనది చర్యల పట్ల అనవసర రాద్ధాంతాలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ గతంలో చేసిన వాటి గురించి కాంగ్రెస్ పార్టీ ఏనాడు అభ్యంతరం చెప్పలేదని కానీ నేడు బీజేపీ ప్రజాప్రతినిధులు మూసీనది విషయంలో అభ్యంతరాలు చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు.గుజరాత్ లో నది ప్రక్షాళన చేస్తే ఒక న్యాయం..తెలంగాణలో చేస్తే మరొక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు.తెలంగాణ కోసం అభివృద్ధి కోసం నిధులు తేవలసిన ఎంపీలు కూడా నిమ్మకునీరుత్తినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను అడ్డుకోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సిద్ధరాములు,జహీరుద్దీన్,బొట్ల బాబు,ఆశాది రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కేవీఆర్




**కామారెడ్డి,నవంబర్20(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి డాక్టర్లకు సూచించారు. బుధవారం కామారెడ్డి జిల్లా ఆసుపత్రిని శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం రోగులతో మాట్లాడి మౌలిక సదుపాయాల గురించి వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే వైద్య సిబ్బందితో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారికి ట్రీట్మెంట్ చేయాలని వారిని కోరారు.సమస్యల పరిష్కారం కావాలని సూచించారు.ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

## మృతిడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..

**కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పట్టు శ్రీనివాస్**



**యాచారం, నవంబర్ 20 (సూర్యరేఖ)** యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామానికి చెందిన చౌదర్ పల్లి ముత్యాలు అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ పెద్దదిక్కు కోల్పోయినందున వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పట్టు శ్రీనివాస్ రూ.5 వేలు చెక్కును ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటాననీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఉంటాయి.మాల్ గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా తను అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కప్పాటి యాదయ్య ,రావుల నరసింహ, చెలిమల బాలకృష్ణ ఎలగపల్లి రాజు,ఐతరాజు సత్యనారాయణ రావుల రమేష్,చౌదర్ పల్లి శేఖర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## యుజిసి చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ ను కలిసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య

**రాజేంద్రనగర్,నవంబర్ 20** న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య బుధవారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు జాతీయ విద్యా విధానం ప్రాధాన్యత,ఆవశ్యకతపై చర్చించారు.జాతీయ విద్యా విధానంపై ఉన్న పలు అపోహలను డాక్టర్.జగదీశ్వర్ ఈ సందర్భంగా నివృత్తి చేశారు.అలాగే భవిష్యత్తు అవసరాల కనుగుణంగా వ్యవసాయ విద్యాలయం నిర్మాణంపై కూడా డాక్టర్.జగదీశ్వర్ పలు సూచనలు చేశారు.వచ్చేనెల 20వ తేదీన జరగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాల లో పాల్గొనవలసిందిగా ప్రొఫెసర్ జానయ్య చేసిన విన్నపానికి డాక్టర్ జగదీశ్వర్ సానుకూలంగా స్పందించారు.తాను ఈ కార్యక్రమంలో పాల్గొంటానని హామీ ఇచ్చారు.అలాగే వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో నూతనంగా నిర్మించ తలపెట్టిన బాలికల వసతి గృహ నిర్మాణానికి యుజిసి తమ వంతు సహకారాన్ని అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.అలాగే ఇరువురి మధ్య తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని..తమ గ్రామంలో తాము



గడిపిన రోజులను వారు గుర్తు చేసుకున్నారు.యూజీసీ చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య నల్గొండ జిల్లాలోని మామిడాల గ్రామం కావటం విశేషం..

# ఫీజు బకాయిలు విడుదల చేయాలి..

**విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావడం లేదు..**

**బెల్లంపల్లి,నవంబర్20(సూర్యరేఖ)** రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారైందని ఏఐఫ్ డిఎస్ జిల్లా కార్యదర్శి గడ్డం సబ్బ ఆరోపించారు.ఏఐఎఫ్ డిఎస్ మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశం బెల్లంపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏఐఫ్ డిఎస్ జిల్లా కార్యదర్శి గడ్డం సబ్బని రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున,రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి హాజరయ్యారు.ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించిందని ఆరోపించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో వివిధ సందర్భాల్లో మేము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం జరిగిందని తెలిపారు.విద్యార్థి, యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేశారని, ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారని,విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకున్నాడని,కానీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్న కూడా విద్యారంగంలో ఉన్న సమస్యలపై ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించని పరిస్థితిలో ఉన్నారని మండిపడ్డారు.సాక్ష్యాత్తు విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉండటం వలన రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని అందరూ భావించారని,కానీ నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారని,




గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అద్దెభవనాలలో కొన సాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికి తాళాలు వేయడం జరిగిందని, విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారుల్లో చలనం కూడా లేదని తెలిపారు.సాంఘిక, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం, నాణ్యతతో కూడిన భోజనం పెట్టకపోవడంతో అనేక మంది విద్యార్థులు అనారోగ్యబారిన పడం జరుగుతుందని తెలిపారు. ఇవన్ని సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు రూ.7,800 కోట్లు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. తమ కోర్సులు పూర్తి అయినా కూడా కళాశాల యాజమాన్యాలు తమ ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని, రేవంత్ రెడ్డి తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కారం చేయాలని తెలియజేయడం జరిగిందని,లేని పక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐఎఫ్డిఎస్ జిల్లా నాయకులు రాహుల్,శేఖర్, మహేందర్, అనిల్,క్రాంతి,పార్టీ నాయకులు పసులేటి వెంకటేష్,ఆరెపల్లి రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే కంటి చూపును కాపాడుకోవాలి





**హెూలీక్రాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు..**


**పాల్గొన్న రాజేంద్రనగర్ ఎంఈఓ శంకర్ రాథోడ్**

**రాజేంద్రనగర్,నవంబర్20** స్వీయ జాగ్రత్తలతో విద్యార్థి దశ నుంచే కంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చని రాజేంద్ర నగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ పేర్కొన్నారు. హెూలీ క్రాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మ్యాక్సీ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 300 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రస్తుత పరిస్థితుల్లో సెల్ ఫోన్, కంప్యూటర్ల వినియోగం అధికమైందన్నారు.వాటి ప్రభావం కంటిపై తీవ్రంగా పడుతుందన్నారు.చాలా మంది కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు వీటిని వీలైనంత తక్కువగా వినియోగించాలని సూచించారు. వీటి వ్యసనంతో విద్యార్థులు ఎంతో విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని,ఒక వేళ ఏదన్నా కంటి సమస్య వస్తే నిర్లక్ష్యం చేయకూడదని, వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని తెలిపారు. పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు సుగుణ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను టివి,సెల్ ఫోన్ లకు దూరంగా ఉండేలా చూసుకోవాలన్నారు.హెూలీ క్రాస్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్య, వైద్య పరమైన సహాయ, సహకారం అందించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. కంటి సమస్యలున్న విద్యార్థులకు త్వరలో అద్దాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మ్యాక్సీ విజన్ ఆస్పత్రి ఆప్తమోటిస్ట్ లియాజ్ అలీ, కౌన్సిలర్ లావణ్య పాల్గొన్నారు.

# తెలంగాణలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**జాజాల రుద్రకుమార్,బచ్చల కూర స్వామిలు**

**రాజేంద్రనగర్,నవంబర్20** తెలంగాణలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, రాజేంద్ర నగర్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బచ్చలకూర స్వామిలు అన్నారు.ఈ మేరకు శంషాబాద్ ఏఎల్ఓ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా పరిధిలో వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని తెలిపారు.అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఐసీ సంస్థకు అప్పజెప్పాలని చూడడం దుర్మార్గమని తెలిపారు.ప్రభుత్వ లేబర్ అధికారుల ఆధీనంలో ఉండాలనే కార్మికులందరూ కోరుతున్నారని, వేల్ఫార్ బోర్డ్ కు సంబంధించిన ఇన్సూరెన్స్ ఈ మధ్యకాలంలో దాదాపు 45 రోజులుగా ఆన్లైన్లో అన్ని అప్లికేషన్లు గాని క్లెయిమ్స్,రెన్యువల్స్ వంటి పనులు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కార్మికులను ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభమై పది రోజులకు పైగా అవుతుందని,అన్ని అప్లికేషన్లలో వాటిలో ఫోటోలు రావడం లేదన్నారు.ఆన్లైన్లో పోస్టర్ రావడం లేదని,నేను ఆన్లైన్ ప్రక్రియ




మొత్తం ఆగిపోయిందని,దీని వల్ల క్లెయిమ్స్ నమోదు చేసుకున్న కార్మికులు కొత్త కార్డులు తీసుకోవాలని అనుకున్న కార్మికులు రెన్యువల్ చేసుకోవాలనుకున్న కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఆన్లైన్ కోసం కార్మికులు కాలయాపనతో పాటు వారు రోజువారి కూలీ చేసుకోలేక కుటుంబాన్ని పోషించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఆన్లైన్ ప్రక్రియ త్వరగా పూర్తిచేసి కార్మికులకు ఇబ్బంది లేకుండా చూడాలని రాజేంద్రనగర్,శంషాబాద్, గండిపేట, మొయినాబాద్, షాబాద్,చేవెళ్ల పరిధి ఏఎల్ఓ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం అందించామన్నారు.ఈ కార్యక్రమంలో రఫీ,నజీర్, తిరుపతయ్య,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్‌లో సీసీ రోడ్డు పనుల ప్రారంభం..



**రాజేంద్రనగర్,నవంబర్20** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాజేంద్రనగర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. కొన్ని నెలల క్రితం సీసీ రోడ్డు పనుల కోసం రూ.6.50 లక్షలు మంజూరయ్యాయని,కానీ వాటిని ప్రారంభించకపోవడంతో ఆ రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా మారిందన్నారు.దీంతో ప్రజలు ప్రయాణాలు చేయలేక ఇబ్బందులు పడుతున్నట్లు జోనల్ కమిషనర్ కు బీజేపీ నాయకులు పలుమార్లు విన్నవించారు.బుధవారం రాజేంద్రనగర్ ఏఈ వేణుగోపాల్,ఈఈ నరేందర్‌గౌడ్ ల ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా డివిజన్ ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి ఈ వేణు గోపాల్,బీజేపీ ఉపాధ్యక్షురాలు ఎం. రమాదేవి,మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి డి. కవితలు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి..


**ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**



**రాజేంద్రనగర్,నవంబర్20** అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ తెలిపారు.మణికొండ మున్సిపాలిటీ లాలమ్మ గార్డెన్ లో అయ్యప్ప స్వామి పూజలో ఎమ్మెల్యే పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...స్వాములందరూ నిష్టతో ఉండి నిర్వహించే ఈ పూజలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బుద్దోళ్ల శ్రీశైలం గురుస్వామి, కౌన్సిలర్ బుదోళ్ల ముత్యాలు,టీపీసీసీ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే అనంతరం డిజిటల్ హెల్త్ కార్డు అందిస్తాం

**షబ్బీర్ అలీ**



**కామారెడ్డి,నవంబర్20(సూర్య రేఖ)** సమగ్ర సర్వే అనంతరం డిజిటల్ హెల్త్ కార్డును అందించి రూ.10 లక్షల వరకు నిమ్స్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు.కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న సీఎంఆర్ఎఫ్ ఫైళ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి కామారెడ్డి నియోజకవర్గంలో 76 మందికి సీఎం సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయించానని అన్నారు.అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటున్నామని అన్నారు.ఎల్ఓసి సరైన సమయంలో అందగా ఎంతోమంది సరియైన పత్రాలు సమయానికి అందక ఇబ్బంది పడుతున్నారని వారికి సమగ్ర సర్వే అనంతరం డిజిటల్ హెల్త్ కార్డు అందించి రూ.10 లక్షల వరకు ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందిస్తామని షబ్బీర్ అలీ అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, బిక్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుకు దూరంగా ఉండాలి

**శంకర్‌పల్లి ఎస్సై సుందర్**



**శంకర్‌పల్లి,నవంబర్20(సూర్యరేఖ)** యువత మత్తుకు దూరంగా ఉండాలని శంకర్‌పల్లి ఎస్సై సుందర్ కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి,మత్తు పదార్థాలతో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ ను కోల్పోతున్నారన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపరాదని తెలిపారు.పాఠశాలలో ర్యాగింగ్ చేయరాదని హెచ్చరించారు.ఎస్సై సుందరయ్య మాట్లాడుతూ..యువత దురలవాట్లకు లోనుకాకుండా పట్టుదలతో చదవాలన్నారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సంబరాలు కాదు.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్**

**టేక్మాల్,నవంబర్20(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను ముందు నెరవేర్చాలని మెదక్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్ అన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలన దినోత్సవాల సంబరాల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని ఎద్దేవా చేశారు.టేక్మాల్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అవుతున్నప్పటికీ ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకోవడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను దాటవేస్తుందని అన్నారు.రైతులకు రుణమాఫీ రైతుబంధు,నిరుపేదలకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ,నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలతోనే పబ్బం గడుపుతుందని,ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టి నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజల ఆశలు నిరాశ చేయవద్దని అన్నారు.రైతులకు రైతు భరోసా,పూర్తి రుణమాఫీ ఇవ్వకుండా ఎగనామం పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తుందని రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పిన రేవంత్ రెడ్డి ఈ సీజన్లో కొన్ని గ్రామాలలో కేవలం ముహూర్తాలు మాత్రమే చేసి వడ్లు తూకం వేయకుండా కాలయాపన చేయడం వల్ల రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్,హరీష్ రావు,కేటీఆర్ లను విమర్శిస్తూ కాలయాపన చేయడం తప్ప ప్రజలకు మీరు ఈ పది నెలల్లో చేసిందేమి లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచిన రైతులకు పూర్తి రుణమాఫీ చేయలేదని,రైతు భరోసా ఇవ్వలేదని, పెన్షన్లు రూ.4 వేలు రాలేదని, కల్యాణ లక్ష్మి ఊసే లేదు గృహలక్ష్మి కింద మహిళలకు రూ.2500 ఇవ్వలేదని, ఇలా చెప్పుకుంటూ పోతే మీ ఆరు గ్యారెంటీలు గాలికి వదిలారు తప్ప చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను హామీల అమలులో కాలయాపన చేయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీల అమలుపై బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడడానికి బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నాయకత్వంలో ఎప్పుడు ప్రజల పక్షాన యువత పక్షాన పోరాటాలకు సిద్ధంగా టిఆర్ఎస్ పార్టీ,పార్టీ శ్రేణులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా భాస్కర్ తెలిపారు.



# తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభోగం తీసుకొస్తాం







**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొలిటిబ్యూరో సభ్యులు బక్కని నరసింహులు,టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్,నవంబర్20** తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకువస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొలిటిబ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు సామ భూపాల్ రెడ్డిలు అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పరపల్లి సామ భూపాల్ రెడ్డి గార్డెన్స్ లో బుధవారం టీడీపీ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ కె.వెంకటేశ్ గౌడ్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.అందుకు ముందుగా పార్టీ నాయకులు టీడీపీ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా ఖమ్మం పార్టీ నరసింహారావు, బక్కని నరసింహులు,శ్రీశ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పార్టీ బలంగా ఉందన్నారు.రాష్ట్రంలో టీడీపీకి నాయకులు లేకపోయినప్పటికీ క్షేత్రస్థాయిలో కేడర్ అలాగే ఉందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుపరిపాలన అందించడంతో పాటు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికి తెలంగాణలో అంతటా కనిపిస్తున్నాయని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సభ్యత్వ నమోదులో టాప్ ప్లేస్ లో ఉండేందుకు నాయకులు,కార్యకర్తలు శక్తివంఛన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఉందని సామ భూపాల్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో మహేశ్వరం పార్లమెంటు కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు రాఘవులు,ఎన్ వెంకటేశ్,అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎవరు మీడియా,సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

**జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి**

**మెదక్,నవంబర్20(సూర్యరేఖ)** ప్రజలు ఎవరు మీడియా, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మీడియా,సోషల్ మీడియాలో వస్తున్న చనిపోయిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు అనే అంశం యొక్క వివరాలను వెల్లడించారు.నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భూ వివాదం విషయంలో ఫిర్యాదుదారుడు ఇమ్మడి శ్రీనివాస్ ఫిర్యాదు ఇవ్వగా నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.ఏదైనా ఫిర్యాదు వస్తే చట్ట ప్రకారం మొదటగా ఎఫ్ఐఆర్ను నమోదు చేసిన తర్వాత ఆ కేసుకు సంబందించి పూర్తి విచారణ చేపట్టిన తర్వాత ఆ కేసుకు సంబందించి మా విచారణలో భాగంగా ఆ సంఘటనతో సంబందం ఉన్న వారిని బాధ్యులుగా చేసి మిగతా వారిని,సంఘటనతో సంబందం లేని వారిని కేసు నుంచి తొలగించడం జరుగుతుందన్నారు.ఈ కేసుకు సంబందించి ఫిర్యాదులో ఉన్న వ్యక్తి పాత్లోత్ విఠల్ కేసు కాక ముందే మరణించినాడని వారి విచారణలో తెలగానే ఈ కేసు నుంచి అట్టి వ్యక్తి పేరును కేసు నుంచి తొలగించినట్లు తెలిపారు.ఈ నెల 8 వ తేదీన ఇదే కేసుకు సంబందించి మళ్ళీ భూ వివాదం జరగగా మళ్ళీ నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని,ఈ విషయంలో మళ్ళీ కేసు నమోదు కావడంతో ఒక వర్గం వారు పోలీస్ వారిని అబాసుపాలు చేసేలా మీడియా,సోషల్ మీడియాలో చనిపోయిన వ్యక్తిపై ఎఫ్ ఐఆర్ నమోదు అని తప్పుడు ప్రచారం చేస్తూ వార్తలు రావడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో పోలీస్ వారిది ఎలాంటి తప్పు లేదని,ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదులో చనిపోయిన వ్యక్తి పేరు ఉన్నదని అది మా విచారణలో అతడు చనిపోయాడని తెలవగానే ఆ వ్యక్తి పేరును కేసు నుంచి తొలగించడం జరిగిందని అన్నారు.ఈ కేసుకు సంబంధించి ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేసే వారిపై పూర్తి విచారణ చేపట్టి అందుకు కారణం అయిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రజలు ఎవరు కూడా మీడియా, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని, పోలీసు శాఖ ఎల్లప్పుడూ చట్ట ప్రకారం నడుచుకుంటుందని బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు.



## చలికాలంలో జాగ్రత్తలు పాటించండి

**- డాక్టర్ ప్రదీప్ రావు**



**రామాయంపేట,నవంబర్20(సూర్యరేఖ)** చలి తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మండల పరిధిలోని పొడిచన్ పల్లి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ప్రదీప్ రావు సూచించారు.బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ..చలి తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో చిన్నపిల్లలు,వృద్ధులు బయటకు రావద్దని సూచించారు.చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఉన్ని వస్తువులు ధరించాలన్నారు. ఎవరైనా వ్యాధుల బారిన పడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**టీపీసీసీ సభ్యులు కౌన్సిలర్ కాకుమాను సునీల్**




**తుర్కయంజాల్,నవంబర్20(సూర్య రేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని టీపీసీసీ సభ్యులు కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు.18 వ వార్డులో కమ్మగూడ మధుర నగర్ కాలనీ లో రూ.10 లక్షలతో నూతన అంతర్గత డ్రైనేజీ,యూజీడీ అభివృద్ధి పనులకు ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యులు కౌన్సిలర్ కాకుమాను సునీల్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నో సంవత్సరాలుగా ఉన్న డ్రైనేజీ ఔట్లేట్ సమస్యలను పరిష్కరించి నూతన డ్రైనేజీ ను రూ.10లక్షలతో ఔట్లెట్ డ్రైనేజీ పనులు ప్రారంభించామన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపాలిటీ చైర్పర్సన్ మల్ రెడ్డి,అనురాధ రామిరెడ్డి సహకారంతో 18వ వార్డు పరిధిలో సీసీ రోడ్లు గాని విద్యుత్ వీధిలైట్లు,అండర్ డ్రైనేజీ, మంచినీళ్లు కానీ ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని,వెంటనే అధికారులతో మాట్లాడి అభివృద్ధి జరిగేలా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జి.జగన్ మోహన్ రెడ్డి,ప్రవీణ్ కుమార్, మల్లయ్య, సందీప్ రెడ్డి, ఆనంద్, రవికుమార్, ఆంజనేయులు, పావని,సుమిత్ర, ప్రసన్న, తేజ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 725 గ్రాముల ఎండు గంజాయిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు



**రామాయంపేట,నవంబర్20(సూర్యరేఖ)** అక్రమంగా ఎండు గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా చేగుంట 44వ జాతీయ రహదారి వడియారం గ్రామ శివారులో జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ సీఐ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. టీఎస్02యూబీ2679 నెంబర్ గల లారీలో అక్రమంగా నిర్వహించిన 725 గ్రాముల ఎండు గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.గంజాయి తరలిస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అంజారుల్ షేక్,రహీం షేక్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.వారి నుంచి రెండు సెల్ ఫోన్లు లారీ స్వాధీనం చేసుకుని రిమాండ్ తరలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గంజాయి విక్రయాలు జరిగినా,సేవించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయాలు జరిగితే అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## రోడ్లపై కుప్పలు వాహనదారులకు తిప్పలు

**కల్లాల్లేక రైతుల హరిగోస**



**మెదక్,నవంబర్20(సూర్యరేఖ)** పల్లెల్లో పంట నూర్పిళ్లు జోరుగా సాగుతున్నాయి. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది.మద్దతు ధర పొందాలంటే వడ్లు ఆరబెట్టాల్సిందే. మరికొందరు ఇంటి అవసరాలకు మిల్లులకు తరలించేందుకు ఎండబెడతారు. ప్రత్యేకంగా కల్లాలు లేకపోవడంతో రైతులకు అవస్థలు తప్పడం లేదు. రహదారుల వెంట ఆరబెడుతున్నారు.దీంతో వాహనదారులు ప్రమాదాల భారీన పడుతున్నారు. రాత్రివేళల్లో ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు జరుగుతున్నాయి.గతంలో ఉపాధి నిధుల ద్వారా కొందరు కల్లాలు నిర్మించుకున్నారు. అధికారులు చర్యలు తీసుకొని కట్టించేలా చూడాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

# నవంబర్ 26న ఇందిరా పార్కులో జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**ఇబ్రహీంపట్నం,నవంబరు20(సూర్య రేఖ)**దకేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటు న్నారని వ్యకాస జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు.సంయుక్త కిసాన్ మోర్చ జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపు మేరకు యాచారం మండలం కుర్మిద్ద గ్రామంలో కరపత్ర పంపిణీ చేసి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వ్యకాస జిల్లా అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ..రైతు వ్యతిరేక 3 చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2020 నవంబర్ 26 వేలాది ట్రాక్టర్లతో లక్షల మంది మంది రైతులు ఢిల్లీలో ప్రదర్శన నిర్వహించారు. 13 నెలల పాటు నిరంత రంగా సాగిన రైతాంగ ఉద్యమ ప్రభావం వల్ల ప్రధానమంత్రి నరేంద్రమోడీ రైతులకు,దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవడం జరిగిందన్నారు. అయిన ప్రమాదం పొంచివుందని,మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న 4 కార్మిక కోడ్స్ వల్ల కనీస వేతనం,ఉద్యోగ భద్రత,సామాజిక భద్రత,8 గంటల పనిదినం ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేస్తున్నారన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,సంవత్సరాలుగా పోరాడుతున్నామని అన్నారు. వామపక్షాల పోరాటంతో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టం పేదలకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.అలాంటి చట్టాన్ని



తీసి వేయడం కోసం అనేక మార్పులు చేసి పూర్తిగా తీసి వేసే పని బీజేపీ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.అనేక వాగ్దానాల చేసినప్పటికీ ఏది పూర్తి స్థాయిలో అమలు చేయలేదు మాటలతో కాలం గడుపుతుందన్నారు.రైతులందరికీ ఇప్పటికీ పూర్తిగా ఋణ మాఫీ చేయలేదన్నారు.రైతుబంధు మీద ఇప్పటి కీ నిర్ణయం తీసుకోలేదని,మహిళకు ఇస్తామన్న రూ.2500 రూపాయలు ఇవ్వలేదన్నారు.ఇంకా కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా 26 న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కరపత్రం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఎం సురేష్,మల్లయ్య,చెన్నయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి కులాలలో సగర కులాన్ని చేర్చకపోవడం అన్యాయం





**సమగ్ర కుల సర్వే లో సగరులను ఇతరుల జాబితాలో చేరిస్తే సహించేది లేదు**

**డెడికేటెడ్ కమిషన్ ముందు స్పష్టం చేసిన సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు**

**రామాయంపేట,నవంబర్20(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల సర్వే చేపట్టిన సందర్భంగా హైకోర్టు సూచనల మేరకు ఏర్పాటు చేసిన వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ ముందు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర సగర కులానికి జరుగుతున్న అన్యాయాలపై వివరించారు.హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్ లో బీసీ సంఘాలు కుల సంఘాలతో డెడికేటెడ్ కమిషన్ సమావేశమై సలహాలు సూచనలు స్వీకరించింది.కమిషన్ చైర్మన్ వెంకటే శ్వరరావు,కమిషన్ కార్యదర్శి సైదులు, ఇతర బీసీ వెల్ఫేర్ అధికారులతో జరిగిన చర్చల సందర్భంగా సగర కులానికి జరుగుతున్న నష్టం పై స్పష్టం గా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వివరించారు. అనాదిగా సగర కులాన్ని ఆర్థికంగా, రాజకీయంగా వెనుకకు నెట్టివేయబడుతూ ప్రభుత్వాల విధానాలు కొనసాగుతున్నా యని ఆరోపించారు. ప్రభుత్వంలో పని చేస్తున్న అధికారులు సైతం పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని కమిషన్ ముందు వివరించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల సర్వే ఫార్మేట్ లో వృత్తి కులాలలో సగర కులాన్ని చేర్చకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు స్పష్టం చేశారు. అధికారుల తప్పిదమే ఇందుకు కారణమని,సర్వేలో సగరుల సంఖ్య తక్కువ వస్తే అందుకు ప్రభుత్వంలో పని చేస్తున్న ఉన్నతాధికారులే బాధ్యత వహించాలని కమిషన్ కు తెలియజేశారు.సర్వేలో కూడా ఎన్యు మరేటర్స్ సేకరిస్తున్న సమాచారాలు సగరులను 104 సీరియల్ నెంబర్లు చేర్చ కుండా ఇతరుల దాంట్లో చేరుస్తున్నట్లు తమకు సమాచారం ఉందని ఆరోపించారు.సగరులను ఇతరుల జాబితాలో చేరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఆర్థికంగా వెనుకబాటుకు లోను కావడమే కారణంతో తమను రాజకీయంగా ఆదరించే వ్యవస్థ లేకపోవడం దురదృష్టకరమని రాజకీయ రిజర్వేషన్లలో సగరులకు ప్రత్యేక హోదా కేటాయించాలని శేఖర్ సగర డిమాండ్ చేశారు.తమ జీవనస్థితిగతులను పరిగణలోకి తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు సముచిత స్థానం దక్కేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కమిషన్ చైర్మన్ కార్యదర్శి కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేశాచారి,గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్,సంచార జాతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్ పూసల,గౌడ కుల సంఘం నాయకులు అయిలి వెంకన్న గౌడ్,విజయ్ కుమార్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ నాయి తదితరులు ఉన్నారు.

# నవంబర్ 26న ఇందిరా పార్కులో జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**ఇబ్రహీంపట్నం,నవంబరు20(సూర్య రేఖ)** కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటు న్నారని వ్యకాస జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు.సంయుక్త కిసాన్ మోర్చ జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపు మేరకు యాచారం మండలం కుర్మిద్ద గ్రామంలో కరపత్ర పంపిణీ చేసి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వ్యకాస జిల్లా అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ..రైతు వ్యతిరేక 3 చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2020 నవంబర్ 26 వేలాది ట్రాక్టర్లతో లక్షల మంది మంది రైతులు ఢిల్లీలో ప్రదర్శన నిర్వహించారు. 13 నెలల పాటు నిరంతరంగా సాగిన రైతాంగ ఉద్యమ ప్రభావం వల్ల ప్రధానమంత్రి నరేంద్రమోడీ రైతులకు,దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవడం జరిగింద న్నారు.అయిన ప్రమాదం పొంచివుందని,మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న 4 కార్మిక కోడ్స్ వల్ల కనీస వేతనం,ఉద్యోగ భద్రత,సామాజిక భద్రత,8 గంటల పనిదినం,ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేస్తున్నారన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,సంవత్సరాలుగా పోరాడుతున్నామని అన్నారు. వామపక్షాల పోరాటంతో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుంద న్నారు.అలాంటి చట్టాన్ని



తీసి వేయడం కోసం అనేక మార్పులు చేసి పూర్తిగా తీసి వేసే పని బీజేపీ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.అనేక వాగ్దానాల చేసినప్పటికీ ఏది పూర్తి స్థాయిలో అమలు చేయలేదు మాటలతో కాలం గడుపుతుంద న్నారు.రైతులందరికీ ఇప్పటికీ పూర్తిగా ఋణ మాఫీ చేయలేదన్నారు. రైతుబంధు మీద ఇప్పటికీ నిర్ణయం తీసుకోలేదని, మహిళకు ఇస్తామన్న రూ.2500 రూపాయలు ఇవ్వలేదన్నారు. ఇంకా కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా 26 న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కరపత్రం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఎం సురేష్,మల్లయ్య,చెన్నయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని వినతి పత్రం

**బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు రావులకోల నరేష్**



**తుర్కయంజాల్,నవంబర్20(సూర్యరేఖ)** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని మాసబ్ ట్యాంక్ డీఎస్ఎస్ భవన్ లో బుధవారం రోజు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి ఐఎఫ్ఎస్ అధికారి బి.సైదులు, బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భుసాని వెంకటేశ్వరరావును కోరారు. ఈ మేరకు భుసాని వెంకటేశ్వర్ రావును బి.సైదులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నరేష్ ప్రజాపతి మాట్లాడుతూ..బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయమే జరుగుతుందని,55 శాతం పైగా ఉన్న బీసీలకు 18 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని,విద్యా ఉద్యోగ రంగాల్లో కూడా బీసీల జనాభా తగ్గట్టు రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డెకరేషన్ లో చెప్పినట్టుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని అన్నారు.గత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే చేసిన లెక్కలు బయట పెట్టకపోగా 27 శాతం ఉన్న స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 18 శాతం కుదించి ఎన్నికలను నిర్వహించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం లాగా ఈ ప్రభుత్వం కూడా సాకులు చెప్పకుండా 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్,నరసింహ నాయక్,చందు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు యాజమాన్యాల టార్గెట్!!

**మొఖం చాటేసినా రాజకీయ నాయకులు!!**

**అడ్వటైజ్మెంట్ నిరాకరిస్తున్న నాయకులు!!**

**ఫోటోలకు ఫోజులు ఇచ్చిన రాజకీయ నాయకులు చేతులెత్తిన వైనం!!**




**కొల్చారం,నవంబర్20(సూర్యరేఖ)** సమాజంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలు ఉన్నది ఉన్నట్లు లేనిది లేనట్లు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న ఒక్క రూపాయి జీతం లేని జర్నలిస్టుల పట్ల పాలక ప్రభుత్వాలు,ప్రతిపక్ష పార్టీలు,వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు,ఉద్యోగ సంఘాలు జర్నలిస్టులను అవసరాల కోసం వాడుకొని వదిలిపెడుతున్నారు.ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం జర్నలిస్టులకు జీతభత్యాలు లేకపోయినా 24 గంటలు ప్రజా సమస్యల పట్ల పనిచేస్తూ రాజకీయ నాయకుల గురించి,ఉద్యోగస్తుల గురించి,పేద ప్రజల గురించి నిరంతరం కష్టపడుతున్న విలేకరులకు ఆయా దినపత్రిక యజమాన్యాలు సోషల్ మీడియా,ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా,సర్కులేషన్ దినపత్రికలు ఇస్తున్న అడ్వర్టైజ్మెంట్ టార్గెట్ పూర్తి చేయలేక ఒత్తిడికి భరించలేక ఆత్మహత్యలు గుండెపోటుతో,డయాబెటిస్ వారితో జర్నలిస్టులు (విలేకరులు) మధ్యలోనే ప్రాణాలు బలికొంటున్న సంఘటనలు ఈ మధ్యకాలంలో ఎన్నో జరిగాయి.అయినా ఈ తెలంగాణ రాష్ట్రంలోని అధికార పార్టీలోని నాయకులు గతంలోని ప్రతిపక్ష పార్టీలో పనిచేసిన నాయకులు జర్నలిస్టుల సమస్యల పట్ల,అడ్వర్టైజ్మెంట్ పత్రికకు సహకరించకుండా ఇష్టారాజ్యంగా ఫోటోలకు ఫోజులిచ్చుకుంటూ ప్రతిరోజు దినపత్రికల్లో అడ్డదిడ్డంగా అవసరాల కోసం న్యూస్ రాయించుకొని ఈరోజు 2025 సంవత్సరం నూతన సంవత్సర క్యాలెండర్ అడ్వర్టైజ్మెంట్ కోసం వెళ్లిన జర్నలిస్టుల పట్ల రాజకీయ నాయకులు ప్రవర్తిస్తున్న తీరు పట్ల తెలంగాణలోని జర్నలిస్టులు మండిపడుతున్నారు.ముఖ్యంగా ఈ మధ్యకాలంలో జర్నలిజంలో కూడా కొంతమంది అవగాహన లేకుండా ఇష్ట రాజ్యాంగా ఏమి తెలవకపోయినా విలేకరి అవతారం ఎత్తి బ్లాక్ మెయిల్ చేయడం వల్లనే అడ్వర్టైజ్మెంట్ ఇవ్వలేకపోతున్నామని రాజకీయ నాయకులు అంటున్నారు.ఎక్కడ చూసినా వందల సంఖ్యలో విలేకరులు అడ్వర్టైజ్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని,రాజకీయ నాయకులు అంటున్నారు.కానీ వాస్తవంగా సీనియర్,జూనియర్ సర్కులేషన్ పత్రికలు అసలైన జర్నలిస్టులు ఉన్నా కూడా ఎవ్వరికీ కూడా రాజకీయ నాయకులు,అధికారులు ఇతర ఏ సంస్థల అయినా కూడా అడ్వర్టైజ్మెంట్ ఇవ్వకుండా నిరాకరిస్తున్నారు.ఒక్కసారి ఆలోచిస్తే కొంతమంది విలేకరి అడ్డం పెట్టుకొని ఏమి తెలవని రాజకీయ నాయకుల చరిత్రలో ఫోటోలు పెట్టి ఆన్లైన్ పత్రికల్లో ఇష్టారాజంగా రాయడం వల్లనే విలువలు కోల్పోతున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి.కొంతమంది యూట్యూబ్ ఛానల్ పేరుతోనా,లోగోలో పెట్టుకొని ఇంటర్వ్యూలు తీసుకొని మరీ గంటల తరబడి రోజుల తరబడి ప్రచురించిన కూడా ఒక్క డ్యూటీ మెంటు కూడా ఒక్క అడ్వర్టైజ్మెంట్ ఇవ్వని పరిస్థితి ఉంది.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా యూట్యూబ్ ఛానల్ ఆన్లైన్ పత్రికల వల్ల వందల సంఖ్యలో జర్నలిస్టులు విలేకరి అనే పేరుతో అడ్వర్టైజ్మెంట్ అడగడం వల్ల ఇవ్వలేకపోతున్నామని రాజకీయ నాయకులు,అధికారులు,ప్రజాసంఘాల నాయకులు, వివిధ కంపెనీల యాజమాన్యాలు అంటున్నారు.మొత్తమ్మీద ఇష్టారాజ్యంగా రాజకీయ నాయకుల చరిత్ర తెలవకుండా వాట్సాప్ గ్రూపులో వస్తున్న వార్తలను కాపీ కొట్టి ఇతర పత్రికలో వస్తున్న చెక్కభజన చేసి కాపీ కొట్టి రాస్తూ పబ్బం గడుపుకుంటున్న కొంతమంది విలేకరుల వల్లనే ఈ నష్టం జరుగుతుందని తెలుస్తుంది.జర్నలిజానికి ఉన్న వృత్తి ధర్మం నాశనమైపోతుందని ఆరోపణలు వస్తున్నాయి.ఇప్పటికైనా గత సంవత్సర కాలం నుంచి ఇష్టారాజ్యంగా ఇతర పత్రికల్లో వస్తున్న వార్తలు, వాట్సప్ లో వస్తున్న వార్తలను కాపీ కొట్టుకొని చెక్కభజన చేసి రాయడం అడ్వర్టైజ్మెంట్ అడగడం మానుకోవాలని రాజకీయ నాయకులు హెచ్చరిస్తున్నారు.మరో పక్క రాజకీయ నాయకులు అవసరాల కోసం విలేకరులను వాడుకుంటున్న సంగతి విలేకరులు ఎందుకు గమనించలేకపోతున్నారని ప్రశ్నలు వస్తున్నాయి.అలాంటి అవగాహన లేని విలేకరుల వల్లనే ఈ సమాజం దుర్మార్గంగా తయారైందని రాజకీయ నాయకులు అంటున్నారు.వెంటనే అనవసరమైన వార్త కథనాలను రాజకీయ నాయకుల చరిత్ర తెలవకుండా వాళ్లు చెప్పిన విషయాలు పత్రికలో రాయకుండా ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించి ఆలోచించి రాయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.అంతవరకు మార్పు రాదని అప్పుడే అడ్వర్టైజ్మెంట్ వస్తుందని రాజకీయ నాయకులు అంటున్నారు.

# తాను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నా



ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ లీడింగ్‌లో కొనసాగుతోంది మీనాక్షి చౌదరి సుశాంత్ నటించిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఈ భామ ఇటీవలే లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్ కొట్టింది. ఈ భామ అక్కినేని సుశాంత్‌ను పెళ్లి చేసుకోబోతుందని ఇండస్ట్రీ సర్కిల్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై మీనాక్షి చౌదరి క్లారిటీ ఇచ్చేసింది. మెకానిక్ రాకీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా ఈ విషయమై మాట్లాడుతూ.. తాను కూడా ఈ పుకార్లను విన్నానని చెప్పింది. వెడ్డింగ్ అంటూ వస్తోన్న వార్తలను కొట్టిపారేస్తూ.. తాను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నానని స్పష్టం చేసింది. అంతేకాదు సలార్ 2లో తాను భాగస్వామ్యం అవుతున్నట్టు వస్తున్న వార్తల్లో కూడా నిజం లేదని చెప్పింది. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌లో ఏదైనా ముఖ్యమైన విషయముంటే అందరితో షేర్ చేసుకుంటానంది.

మీనాక్షి చౌదరి ఇటీవలే మట్కాతో ప్రేక్షకుల ముందుకు రాగా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ భామ మరోవైపు వెంకటేశ్-అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కుతున్న సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.




# 2025 ఫస్ట్ హాఫ్‌ను టేకోవర్ చేసిన ధనుష్..

## కుబేర సహా 3 సినిమాలు

కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ రాయన్ సక్సెస్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ ఫాంలో కొనసాగుతున్నాడు. ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నటిస్తోన్న కుబేర కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నాడు. ధైర్యవంతులనే అదృష్టం వరిస్తుంది.. అంటూ చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో నవ్వుతూ కనిపిస్తున్న ధనుష్ లుక్, కుబేర గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. చాలా రోజుల తర్వాత ఎక్జయిటింగ్ న్యూస్‌ను షేర్ చేసింది ధనుష్ టీం. ఈ మూవీని ఫిబ్రవరి 21న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ టాలెంటెడ్ నటుడు కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న మరో మూవీ ఇడ్లికడై ఐఐ%4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది.ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రంలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. వీటితోపాటు ధనుష్ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న సినిమా %చీజుజుఖ%. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ లెక్కన ధనుష్ 2025 ఫస్ట్ హాఫ్‌ను మొత్తం టేకోవర్ చేసేశాడని అర్థమవుతోంది. ఇది ధనుష్ అభిమానులకు పండగే అని చెప్పాలి.

# మూడోసారి.. సూర్య, త్రిష కాంబినేషన్





కోలీవుడ్ హీరో సూర్య శివ దర్శకత్వంలో నటించిన కంగువ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. కాగా సూర్య ఇక నెక్ట్స్ చేయబోయే సినిమాలపై ఫోకస్ పెట్టాడు. ఇప్పటికే స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం లో సూర్య 44 సుధా కొంగర డైరెక్షన్‌లో సూర్య 43కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. వీటితోపాటు ఆర్జే బాలాజీ డైరెక్షన్‌లో సూర్య 45 కూడా చేస్తున్నాడు. కొన్ని రోజుల ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూనే ఉంది. నవంబర్‌లోనే ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్తుందని ఇప్పటికే ఓ అప్‌డేట్ తెరపైకి వచ్చింది. తాజాగా క్రేజీ న్యూస్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ సినిమాలో సూర్యకు జోడీగా చెన్నై సుందరి త్రిష మరోసారి మెరువబోతుందని, దీనిపై అధికారిక రావడమే ఆలస్యమని ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే సూర్య-త్రిష కాంబోలో రాబోయే మూడో సినిమా కానుంది. ఆర్జే బాలాజీ డైరెక్షన్‌లో చేయాల్సి ఉండగా.. ఇప్పుడు ఆ సినిమా స్థానంలో సూర్య 45 చేరిపోయింది. ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




# చైనాలో విజయ్ సేతుపతి మహారాజ

### రికార్డ్ స్క్రీన్లలో రిలీజ్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి  కాంపౌండ్ వచ్చిన చిత్రం మహారాజ కురంగు బొమ్మై ఫేం నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50గా వచ్చిన ఈ చిత్రం జూన్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై వసూళ్ల వర్షం కురిపించింది. మహారాజ 28 రోజుల థియాట్రికల్ రన్ తర్వాత పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా జులై 12న డిజిటల్ డెబ్యూ ఎంట్రీ ఇచ్చి.. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ చార్ట్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. చాలా రోజుల తర్వాత మరోసారి వార్తల్లో నిలిచింది. మహారాజ ఇక చైనీస్ భాషలో సందడి చేయనుంది. చైనాలో భారీ స్థాయిలో విడుదలవుతూ అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం మహారాజ నవంబర్ 29న చైనా వ్యాప్తంగా 40 వేలకుపైగా స్క్రీన్స్‌లలో విడుదల కానుంది. చైనా ఫిలిం ప్రొడక్షన్ కంపెనీ Yi Shi Films అలీబాబా పిక్చర్స్‌తో భాగస్వామ్యమవుతూ చైనాలో భారీ సంఖ్యలో విడుదల చేస్తున్న భారతీయ సినిమాగా మహారాజ నిలువనుంది. మరి తెలుగు సినిమాను చైనా ప్రేక్షకుల ఎలా రిసీవ్ చేసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# రామ్‌తో భాగ్యశ్రీ బోర్సే



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు ప్రకటిస్తూ మేకర్స్ విడుదల చేసిన ప్రీ లుక్‌లో సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు రామ్. రాపో22గా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి తాజాగా హీరోయిన్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అందమైన ప్రయాణంలో భాగమవుతున్న భాగ్యశ్రీబోర్సేకు స్వాగతం పలుకుతూ మేకర్స్ విడుదల చేసిన స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్‌తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన భాగ్య శ్రీ బోర్సే.. ఈ సినిమాలో అందాలు ఆరబోసినా బాక్సాఫీస్ వద్ద సినిమా ఢీలా పడిపోయింది. మరి రామ్ సినిమాతోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,